www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

31 YEARS ANNIVERSARY

సంపుటి : 31 సంచిక : 321 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Wednesday, March,4, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00

### తెలంగాణ కాంగ్రెస్ రాజ్యసభ


# అభ్యర్థులపై నేడు స్పష్టత

- నేడు ఢిల్లీకి సీఎం రేవంత్
- అభ్యర్థుల ఎంపికకు సంబంధించి ప్రతిపాదనలతో ఢిల్లీకి రావాలని పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ..
- ప్రతిపాదనలతో ఢిల్లీకి వెళ్లనున్న సీఎం రేవంత్, మహేష్ గౌడ్
- ఢిల్లీ రావాలని సీఎంకు రాహుల్ గాంధీ సూచన
- ఒక స్థానంలో సింఘ్వీ పేరు దాదాపు ఖరారైనట్లు ప్రచారం
- రెండో సీటు ఎవరికి దక్కుతుందనే దానిపై కొనసాగుతున్న ఉత్కంఠ



**హైదరాబాద్,మార్చి3**

తెలంగాణ నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభకు ఎవరిని పంపాలనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది. అభ్యర్థులను ఖరారు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బుధవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. పార్టీ అధిష్ఠానంతో చర్చించి రెండు స్థానాలకు పేర్లను ఖరారు చేయనున్నారు. అభ్యర్థుల ఎంపికకు సంబంధించి ప్రతిపాదనలతో ఢిల్లీకి రావాలని పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. సోమవారం శంషాబాద్ విమానాశ్రయం లాంజ్‌లో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్, కేసీ వేణుగోపాల్, మహేశ్ కుమార్ గౌడ్‌ల మధ్య ఈ విషయంపై ప్రాథమికంగా చర్చ జరిగింది. రాష్ట్రం నుంచి రెండు రాజ్యసభ స్థానాలు కాంగ్రెస్‌కు దక్కనుండగా, అందులో ఒక సీటును సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీకే తిరిగి కేటాయించాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో రెండో స్థానం ఎవరికి దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది. దీనిపై బుధవారం జరిగే సమావేశంలో పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.






### పశ్చిమాసియా యుద్ధం.. చిక్కుకున్న భారతీయుల కోసం

# ప్రత్యేక విమానాలు

- పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నడుమ భారతీయులకు ఊరట
- జెడ్డా, మస్కట్, అబుదాబి నుంచి ప్రత్యేక విమాన సర్వీసులు
- ప్రవాసుల కోసం రంగంలోకి దిగిన తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు
- ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణం.. పెరిగిన టికెట్ ధరలు

**ఇంటర్నెట్ డెస్క్,మార్చి3.**

ఇరాన్-అమెరికా మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణంతో పశ్చిమాసియా దేశాల్లో చిక్కుకుపోయిన భారతీయులకు కేంద్ర ప్రభుత్వం ఊరట కల్పించింది. మూడు రోజులుగా నిలిచిపోయిన విమాన రాకపోకలను మంగళవారం నుంచి పాక్షికంగా పునరుద్ధరించారు. జెడ్డా, మస్కట్, అబుదాబి వంటి నగరాల నుంచి భారత్‌కు ప్రత్యేక విమాన సర్వీసులు ప్రారంభం కావడంతో ప్రవాసుల కుటుంబాల్లో ఆందోళన తగ్గింది. గల్ఫ్‌లో చిక్కుకున్న తమ పౌరులను సురక్షితంగా రప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అప్రమత్తమయ్యాయి. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇప్పటికే కేంద్ర విదేశాంగ శాఖతో సంప్రదింపులు జరిపారు. ఢిల్లీలోని ఏపీ, తెలంగాణ భవన్‌లలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి, బాధితుల కుటుంబాలకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నారు. ఇండిగో సంస్థ జెడ్డా నుంచి హైదరాబాద్, ముంబై, ఢిల్లీకి 10 ప్రత్యేక విమానాలను నడుపుతోంది.



# సీపీఎం సీనియర్ నేత తమ్మినేనిపై వేటు

- రాష్ట్ర కార్యదర్శి ఎన్నికలో లాబీయింగ్‌కు పాల్పడ్డారని తీవ్ర ఆరోపణ
- తమ్మినేనితో పాటు మరో ఇద్దరు నేతలపైనా క్రమశిక్షణ చర్యలు
- ఇచ్చిన వివరణలో ఆత్మవిమర్శ లేదని అధిష్ఠానం అసంతృప్తి

**హైదరాబాద్,మార్చి3**

తెలంగాణకు చెందిన సీపీఎం సీనియర్ నేత, పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంపై ఆ పార్టీ కేంద్ర కమిటీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. ఆయన్ను అభిశంసిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. 2024లో జరిగిన రాష్ట్ర పార్టీ నూతన కార్యదర్శి ఎన్నికల సమయంలో ఆయన అనుసరించిన తప్పుడు రాజకీయ వైఖరి, పార్టీ నిబంధనల ఉల్లంఘనలే ఈ చర్యకు కారణంగా పేర్కొంది. రాష్ట్ర కార్యదర్శి ఎన్నికల సమయంలో ప్రజాస్వామ్యయుత చర్చకుబదులుగా లాబీయింగ్, ప్రలోభాలు, అస్తిత్వవాద రాజకీయాలు నడిచాయని కేంద్ర కమిటీ తీవ్రంగా ఆక్షేపించింది. ఈ పరిణామాలతో పార్టీ రాష్ట్ర కమిటీ నిట్టనిలువునా చీలిపోయిందని, ముఠాతత్వం ఆందోళనకర స్థాయికి చేరిందని తన నివేదికలో స్పష్టం చేసింది.

# నష్టమొచ్చినా తగ్గని పీఎఫ్ వడ్డీ

### 2025-26 ఆర్థిక సంవత్సరానికి పీఎఫ్ వడ్డీ రేటు 8.25 శాతంగా ఖరారు

ఉద్యోగుల భవిష్య నిధి (పీఎఫ్) చందాదారులకు శుభవార్త. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను పీఎఫ్ డిపాజిట్లపై వడ్డీ రేటును 8.25 శాతంగా కొనసాగించాలని ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) నిర్ణయించింది.

### శ్రీకాకుళం ఏబీసీడబ్ల్యూవో

# ఇంట్లో కోట్లు

- ఏబీసీడబ్ల్యూవో బాల ముకుందరావు ఇళ్లపై ఏసీబీ దాడులు
- సోదాల్లో రూ.1.10 కోట్ల విలువైన అక్రమాస్తుల గుర్తింపు
- మెస్ బిల్లుల మంజూరుకు లంచాలు తీసుకుంటున్నట్లు ఆరోపణలు

**అమరావతి,మార్చి3,**

శ్రీకాకుళం జిల్లాలో ఓ అవినీతి అధికారి బాగోతం వెలుగులోకి వచ్చింది. నరసన్నపేట వెనుకబడిన తరగతుల సహాయ సంక్షేమ అధికారి (ఏబీసీడబ్ల్యూవో) గడ్డి బాల ముకుందరావు నివాసాల్లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిన్న సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు రూ.1.10 కోట్ల విలువైన అక్రమాస్తులను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. నరసన్నపేటతో పాటు సోంపేట విభాగానికి కూడా బాల ముకుందరావు ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. వసతిగృహాల మెస్ బిల్లులు మంజూరు చేయడానికి, ప్రతి విద్యార్థికి రూ.15 చొప్పున వార్డెన్ల నుంచి ఆయన లంచం వసూలు చేస్తున్నారన్న ఆరోపణలపై ఏసీబీకి ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది జనవరి 28న అధికారులు ఆయన కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టగా, లెక్కల్లో చూపని రూ.1,84,070 నగదు పట్టుబడింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా నిన్న శ్రీకాకుళం పట్టణంలోని బాల ముకుందరావుకు చెందిన రెండు ఇళ్లలో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు జరిపారు. స్వాధీనం చేసుకున్న ఆస్తుల మొత్తం విలువ రూ.1.10 కోట్లుగా ఉంటుందని, కేసుపై దర్యాప్తు కొనసాగుతోందని ఏసీబీ అధికారులు తెలిపారు.



# రైతులకు శుభవార్త చెప్పిన ఏపీ కూటమి ప్రభుత్వం

- ఏపీలో పెండింగ్‌లో ఉన్న 46,113 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు ఆమోదం
- రూ.250 కోట్ల వ్యయంతో రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశాలు

**అమరావతి,మార్చి3**

ఆంధ్రప్రదేశ్‌లోని వేలాది మంది రైతులకు కూటమి ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న 46,113 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు సోమవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. సాగు సీజన్ ప్రారంభానికి ముందే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



### కేంద్రం మౌనం తటస్థత కాదు..

# బాధ్యతారాహిత్యం

- ఇరాన్ అధినేత హత్యపై కేంద్రం మౌనాన్ని తప్పుపట్టిన సోనియా గాంధీ
- ఇది నైతిక బాధ్యతల నుంచి పారిపోవడమేనని విమర్శ
- మోదీ ఇజ్రాయెల్ పర్యటన తర్వాత దాడి జరగడంపై అనుమానం

**న్యూఢిల్లీ,మార్చి3**

ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్యపై కేంద్ర ప్రభుత్వం మౌనం వహించడాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తీవ్రంగా విమర్శించారు. ఈ క్లిష్ట సమయంలో భారత్ మౌనంగా ఉండటం తటస్థత అనిపించుకోదని, అది నైతిక బాధ్యత నుంచి తప్పుకోవడమేనని ఆమె ధ్వజమెత్తారు.



### అరబ్ దేశాలపై ఇరాన్

# క్షిపణి దాడులు

**గల్ఫ్ దేశాల మౌనం వెనుక మర్మమేంటి?**



**ఇంటర్నెట్ డెస్క్,మార్చి3.**

ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణానంతరం పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్ ప్రయోగిస్తున్న క్షిపణులు దుబాయ్, అబుదాబి వంటి నగరాలపై పడుతున్నప్పటికీ, సౌదీ అరేబియా, యూఏఈ వంటి శక్తిమంతమైన గల్ఫ్ దేశాలు ఎదురుదాడికి దిగకుండా మౌనం పాటిస్తున్నాయి.

# అగ్నిప్రమాద బాధితులకు మేమున్నామంటూ అండగా నిలిచిన బీఆర్ఎస్

## సుమారు 30 వేల రూపాయలు నిత్యవసర సరుకులు వంట సామాగ్రి పంపిణీ-ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు స్థానిక ఎమ్మెల్యే జారే హామీ



అశ్వారావుపేట, మార్చి 3 ప్రజాదర్బార్ అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయి నిరాశ్రయుడైన కుటుంబానికి బీఆర్ఎస్ మండల నాయకులు అండగా నిలిచారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని కోయి రంగాపురం గ్రామపంచాయతీ పరిధిలో కారం మల్లయ్యకు చెందిన ఇల్లు సోమవారం అగ్నికి ఆహుతైంది. ఈ ఘటనలో ఇంటి సామగ్రి పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలిసిన వెంటనే స్థానిక బీఆర్ఎస్ నాయకులు మంగళవారం బాధితుడి నివాసానికి చేరుకుని సుమారు రూ.30 వేల విలువైన నిత్యావసర సరుకులు, బట్టలు, వంట పాత్రలు అందజేశారు. కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కు చరవాణి ద్వారా వివరాలు తెలియజేసి, తక్షణ సహాయం చేయడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, బాధిత కుటుంబానికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే స్పందనకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మండల తహశీల్దార్‌ను సంప్రదించి, ప్రభుత్వ పరంగా లభించే ఆర్థిక సహాయం త్వరితగతిన అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, మాజీ జడ్పీటీసీ జూపల్లి రమణరావు, మండల నాయకులు సంక ప్రసాద్, కాసాని చంద్రమోహన్, చిన్నంశెట్టి వెంకట నరసింహం, డాక్టర్ భూక్యా ప్రసాద్, జజ్జూరి శ్రీరామమూర్తి, జీవన్‌రావు, కోయి రంగాపురం సర్పంచ్ సోడియం చిన్న గంగమ్మ, చందా లక్ష్మీనర్సయ్య, పుట్ట సత్యం, మాజీ ఎంపీటీసీ తిరుపతిరావు, చిచ్చుడి వెంకటేష్, అమీర్, చిమటబోయిన వెంకటేశ్వరరావు, దేరంగుల కురేశు , తుమ్మల నాగేశ్వరరావు, సీతారాముడు, నవీన్, కృష్ణారెడ్డి, పటేల్, ఎస్కే నాసరి తదితరులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అగ్నిప్రమాదంతో నష్టపోయిన కుటుంబానికి రాజకీయ పక్షపాతాలు మరిచి అందరూ అండగా నిలవడం రాజకీయాల్లో శుభ పరిణామంగా భావించవచ్చు.

# అధికారుల చుట్టూ తిరగాల్సిన పనిలేదు... అన్నీ సర్టిఫికెట్లు ఆన్ లైన్ లోనే

## రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టు కింద ఆదాయ ధ్రువపత్రాల జారీ ప్రక్రియ-దశలవారీగా కుల, నివాసం వంటి ఇతర ధ్రువపత్రాలు సులువుగా జారీ చేసే విధానం- ఇబ్బందులు దూరం చేసేలా ప్రభుత్వ విధానం

కొత్తూరు, మార్చి 03 (ప్రజా దర్బార్): చదువు కోసం, ఉద్యోగాల కోసం ఇన్?కం సర్టిఫికెట్ కావాలంటే మీసేవ కేంద్రంలో అప్లై చేసుకుని ఆ తర్వాత ఆ దరఖాస్తుకు జత చేసిన ఆధార్, రేషన్‌కార్డు, ఇతర పత్రాలతో రెవెన్యూ ఆఫీసుకు వెళ్లి సిబ్బందిని బతిమాలే రోజులు త్వరలోనే దూరం కానున్నాయి. మీ సేవ కేంద్రం ద్వారా అప్‌లోడ్ చేసిన పేపర్ల ఆధారంగా ఎక్కడికీ వెళ్లకుండానే సర్టిఫికెట్లు ? జారీచేసే పారదర్శక సేవలకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పైలట్ ప్రాజెక్టు కింద తొలుత అత్యవసరంగా భావించే ఇన్?కం సర్టిఫికెట్ జారీ ప్రారంభంగా కాగా దశలవారీగా క్యాస్ట్, రెసిడెన్సీ వంటి ఇతర ధ్రువపత్రాలు సులువుగా జారీ చేసే విధానం అందుబాటులోకి తీసుకురానున్నారు. పుట్టిన దగ్గర నుంచి చనిపోయే వరకు ప్రతి వ్యక్తి ఏదో ఒక సందర్భంలో రెవెన్యూ ఆఫీస్?లో అడుగుపెట్టాల్సి ఉంటుంది. ఇదే అదునుగా అక్కడ కొంతమంది సిబ్బంది అమాయకుల అవసరాలను ఆసరాగా చేసుకుని అన్ని సవ్యంగానే ఉన్నా చేతులను తడపనిదే సర్టిఫికెట్లు జారీ చేయడం లేదనే విమర్శలు పెద్ద ఎత్తున ఉన్నాయి. మీసేవ ద్వారా దరఖాస్తు సమర్పించినా మళ్లీ కార్యాలయానికి, రెవెన్యూ సిబ్బంది వద్దకు పరుగులు పెడుతున్న తరుణంలో దరఖాస్తుదారుల ఇబ్బందులు దూరం చేసేలా సర్కారు కొత్త విధానం ఊరటనివ్వనుంది. మీసేవ ద్వారా అప్లై చేస్తే దరఖాస్తు తొలుత గ్రామ రెవెన్యూ పాలనాధికారి(జీపీవో)కి లాగిన్‌లోకి వస్తుంది. ఆయన విచారణ తర్వాత మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్(ఎంఆర్ఐ)కి, తదనంతరం ఆర్ఐ నేరుగా డిప్యూటీ తహసీల్దార్(డీటీ) లాగిన్‌కి చేరవేరుస్తారు. ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు జిల్లా, రాష్ట్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తుంటారు. దీంతో రెవెన్యూ సిబ్బంది ఎలాంటి నిర్లక్ష్యం చేసే వీలుండదు. ఇప్పటికే చాలా చోట్ల ఆదాయ పత్రాన్ని ఆన్‌లైన్‌లో ధ్రువీకరించే ప్రక్రియ మొదలైంది. ఇటీవలే ఐఏఎస్?లతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజలు ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారానే అన్ని సేవలు పొందేలా సాంకేతిక సంస్కరణలు తేవాలని అధికారులందరికీ సూచించారు. విద్యుత్ మీటర్, ఇంటి



నిర్మాణానికి పర్మిషన్, నల్లా కనెక్షన్ ఇలా ప్రభుత్వం నుంచి పొందాల్సిన అనుమతులు, సేవలకు ప్రజలు ఆఫీసులకు రావాల్సిన అవసరం లేకుండా పనులు జరగాలని ఆదేశాలు జారీ చేశారు. ఏ ఫైలు, ఏ అర్జీ ఎక్కడ ఉందో అప్లికేషన్ చేసిన వ్యక్తి తెలుసుకునే విధంగా సులభమైన పద్ధతులు ఉండాలన్నారు. అలాగే రైతుల భూ సమస్యలు వేగంగా పరిష్కరించే విధంగా ఉండాలన్నారు. సమూల మార్పులతో సాంకేతిక సంస్కరణలు అమలు చేసేందుకు సీనియర్ ఐఏఎస్ జయేశ్ ?రంజన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ వేయాలని సీఎం రేవంత్? రెడ్డి ఆదేశించారు. 3 వారాల్లో కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి అందించాలని నిర్దేశించారు. ప్రతి విభాగం ఈ,ఆఫీస్ విధానం, డిజిటల్ గవర్నెన్స్ అమలు చేయాలని, అన్ని శాఖలకు సంబంధించిన డేటా నిల్వ చేస్తున్న పాత కాలం సర్వర్?లను వచ్చే 20 ఏళ్లకు సరిపడేలా క్లారిటీతో అప్?గ్రేడ్? చేసుకోవాలని స్పష్టం చేశారు. మహాలక్ష్మి, రేషన్ కార్డులు, రూ.500కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ వంటి సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ చేరాలన్నారు. సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను వెంటనే అందించాలన్నారు. రేషన్ కార్డులు అప్లై చేసుకునే ప్రక్రియ నిరంతరం కొనసాగాలని సీఎం చెప్పారు..

# రంగుల హరివిల్లుగా మారిన మర్రిగూడ -- హోలీ సంబరాలకు ఊరంతా కదిలింది





మర్రిగూడ 03 మార్చి ప్రజాదర్బార్‌మర్రిగూడ గ్రామం హోలీ పండుగ సందర్భంగా రంగుల హరివిల్లుగా మారింది. గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరీష–లోకేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో అంగరంగ వైభవంగా సాగాయి. డీజే మోగిన ప్రతి తాళానికి యువత కాళ్లు కదిలించగా, రంగుల చల్లార్పులతో గ్రామం మొత్తం ఆనంద తరంగాల్లో మునిగిపోయింది. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ కలసికట్టుగా పాల్గొని పండుగకు ప్రత్యేక శోభను చేకూర్చారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకోవడం ద్వారా గ్రామ ప్రజలు ఐక్యతను మరింత బలపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేశ్వరం రమేష్, వార్డ్ సభ్యులు గ్యార వెంకటమ్మ యదయ్య, నల్ల చంద్రశేఖర్, కొండాపురం నరేష్, చెరుకు శ్రీరాములు గౌడ్, కొలుకులపల్లి యదయ్య, యండి యూసుఫ్ తదితరులు పాల్గొని వేడుకలకు మద్దతుగా నిలిచారు. యువత అధిక సంఖ్యలో హాజరై సందడిని రెట్టింపు చేశారు. స్నేహం, ప్రేమ, ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ హోలీ వేడుకలు మర్రిగూడలో చిరస్మరణీయంగా నిలిచాయి.

# కాపుల కనపర్తి గ్రామంలో సి సి కెమెరాలు ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచి

సంగెం ప్రజాదర్బార్ మార్చి 3:ముందస్తు జాగ్రత్త ఎంతో అవసరమని సంగెం మండలం కాపుల కనపర్తి గ్రామంలో నిఘా ఏర్పాటు చేసి సోమవారం రోజు ఎసిపి మామునూరు వెంకటేష్ సిఐ పర్వతగిరి రాజగోపాల్ ,సంగెం ఎస్ఐ కే వంశీ కృష్ణ, గ్రామంలో గ్రామ సర్పంచ్ సహకారంతో 16 కొత్త కెమెరాలు ఏర్పాటు చేయడాన్ని సర్పంచి సదిరం చంద్రమౌళి ని అభినందించారు, తదుపరి అంతరం పెట్రోలింగ్ కారును రిబ్బన్ కటింగ్ చేసి ఓపెనింగ్ చేశారు, ఎసిపి మాట్లాడుతూ యాక్సిడెంట్లు మరియు దొంగతనాలు జరగకుండా ఈ రేడియం ఇమే జ్ కలిగిన పోలీస్ కారు కాపాడుతుందని చెప్పారు, సిఐ మాట్లాడుతూ కాపుల కనపర్తి గ్రామస్తులలాని అన్ని గ్రామాల్లో గ్రామస్తుల సహకారంతో అందరూ సీసీ కెమెరాలు తప్పనిసరిగా పట్టించుకున్నట్లయితే రానున్న కాలంలో యాక్సిడెంట్లు మరియు దొంగతనాలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అడ్డుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.




# అత్యంత భక్తి శ్రద్ధలతో చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం





చింతకాని, మార్చ్ 03 ప్రజా దర్బార్ : ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లోని చింతకాని స్థానిక గ్రామంలో చెన్నకేశవ స్వామి దేవాలయంలో శ్రీ భూనీళా సమేత శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా అత్యంత భక్తి శ్రద్ధలతో కన్నుల పండగగా ఊరువాడ మారుమ్రోగుతూ స్వామివారు రాత్రి 7గంటలకు ఎదుర్కోలు కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని అమ్మవారిని తీసుకొని వచ్చి కళ్యాణ కట్టును నిర్వహించడం జరిగింది . ఈ కళ్యాణం సందర్భంగా ఆలయ చైర్మన్ యండపల్లి శ్రీనివాసరావు దంపతులు పీటల మీద కూర్చొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈవో చూడూరూ రామకోటేశ్వరరావు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మండల మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంచుమర్తి రామకృష్ణ, సర్పంచ్ లోయ ఉపేందర్, ఆలయ కమిటీ సభ్యులుక కొమ్మిని రామారావు,కొడవకంటి రాంబాబు, పెదగౌండ్ల వెంకటనారాయణ,బండి తిరుపతయ్య,తూము బిక్షం,పగిడిపల్లి నవత,మల్లెల వెంకటేశ్వర్లు, పోట్ల నరసింహారావు, తూము ప్రభాకర్, పోట్ల అజయ్, తూము తిరపయ్య సైదులు, కొమ్మిన నాగేశ్వరావు, వడ్రానపు శివ, వడ్రానపు వెంకటేష్, వడ్రానపు రామయ్య, పొట్లనాగేశ్వరరావు, దేశ బోయిన వెంకటేశ్వర్లు, మరియు గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వృద్ధుల ఆశీర్వాదాల మధ్య జన్మదిన వేడుకలు

## - ఎఫ్‌సీఎన్ వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించిన తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి-"చిరునవ్వుతో సేవ"కు నిలువెత్తు ఉదాహరణ

షాద్ నగర్ మార్చి 3(ప్రజాదర్బార్):–తన జన్మదినాన్ని సేవా కార్యక్రమంతో జరుపుకుంటూ ఆదర్శంగా నిలిచారు కేశంపేట్ మాజీ జెడ్పీటీసీ శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి. నందిగామ బైపాస్ సమీపంలోని లింగారెడ్డిగూడెం గ్రామ పరిధిలో ఉన్న (ఎఫ్‌సీఎన్) వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య ఆమె తన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని పెద్దలను ఆప్యాయంగా కలుసుకుని వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. వారికి పండ్లు, మిఠాయిలు అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి, వారి ఆశీర్వాదాలు స్వీకరించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ... "జన్మదినం అంటే కేవలం వేడుక కాదు... మన జీవితం ఇతరులకు ఉపయోగ పడేలా ఉండాలి. వృద్ధుల ఆశీర్వాదాల కంటే గొప్ప వరం మరొకటి లేదు. వారి చిరునవ్వే నాకు నిజమైన బహుమతి" అని భావోద్వేగంగా పేర్కొన్నారు. సమాజంలో నిరాధారులు, వృద్ధులు, అవసరమైనవారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె అన్నారు. వృద్ధాశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ, జన్మదినాన్ని ఇలాగే సేవా కార్యక్రమంగా నిర్వహించడం ప్రశంసనీయం అని తెలిపారు. వృద్ధుల పట్ల చూపిన ప్రేమ, ఆప్యాయతకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు



సమాజానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వృద్ధులతో కలిసి భోజనం చేసి, కొంతసేపు వారితో ముచ్చటించడం ద్వారా ఆమె సేవాభావాన్ని మరోసారి చాటుకున్నారు. "చిరునవ్వుతో సేవ" అనే భావనను ఆచరణలో చూపిస్తూ తన జన్మదినాన్ని అర్థవంతంగా మార్చుకున్న తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి చర్యకు స్థానిక ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. సమాజంలో సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని పలువురు ఆకాంక్షించారు.

# సహజ సిద్ధమైన రంగులతో హోలీ సంబరాలు

మెదక్ ప్రతినిధి.మార్చి 3( ప్రజా దర్బార్)మెదక్ జిల్లా కలెక్టరేట్, అందనపు కలెక్టర్ క్యాంప్ కార్యాలయాల్లో హోలీ కార్యక్రమాల్లో రిజిస్టర్ కోఆపరేటివ్ సొసైటీ కమిషనర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ రెవిన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ , అధికారులు సిబ్బందితో కలిసి స్వయంగా పాల్గొని అధికారులకు, సిబ్బందికి రంగులు పూసి, హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి ...కోఆపరేటివ్ సొసైటీ కమిషనర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఈ రంగుల హోలీని ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ సహజ సిద్ధమైన రంగులతో ప్రజలందరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# కారేపల్లి లో ఘనంగా ప్రపంచ వన్యప్రాణి దినోత్సవ వేడుకలు




కారేపల్లి ప్రజాదర్బార్ మా ర్చ్ 3 భావి తరాల మనుగడ కోసం జీవవైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని కారేపల్లి అటవీశాఖ అధికారులు పిలుపునిచ్చారు. వన్యప్రాణులు మొక్కల ప్రాముఖ్యతను చాటిచెప్పే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి ప్రకటించిన ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని (ఔఔణ) పురస్కరించుకొని, మంగళవారం కారేపల్లి రేంజ్ పరిధిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మానవ జీవనానికి మద్దతు ఇవ్వడంలో వన్యప్రాణుల పాత్రను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా "ఔషధ మరియు సుగంధ మొక్కలు: ఆరోగ్యం, వారసత్వం మరియు జీవనోపాధిని సంరక్షించడం" అనే నినాదంతో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా అటవీ అధికారులు మాట్లాడుతూ, భావి తరాల మనుగడ కోసం జీవవైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి రేంజ్ అటవీ శాఖ సిబ్బంది స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైలు పట్టాలు దాటుతుండగా వలస కూలి మృతి




చంద్రుగొండ మార్చి 03 ప్రజా దర్బార్ గూడ్స్ రైలు ను ఢీకొని వలస కూలీ మృతి చెందిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో చోటుచేసుకుంది. మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం చతిస్గడ్ జిల్లా గగన్పల్లికి చెందిన సోయం రాములు వయసు 50 సంవత్సరాలు బ్రతుకుతెరువు కోసం చంద్రగొండ మండలంలో మిర్చి పంట కోత కు కూలీగా వచ్చి కూలి పనులు చేసుకుంటూ ఉండగా మంగళవారం ఉదయం వేకువజామున 6 గంటల సమయంలో పంట కోయుటకు బయలుదేరి క్రమము లో ఆగి ఉన్న గూడ్స్ రైలు దాటుతుండగా వేరొక గూడ్స్ రైలు ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. చంద్రగొండ రైల్వే సిబ్బంది రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వగా మృతదేహాన్ని రైల్వే పోలీసులు స్వాధీనపరచుకొని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం తరలించారు.

# బూజునూర్ హైస్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు




ప్రజాదర్బార్, కరీంనగర్ :బూజునూర్ హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.నేషనల్ సైన్స్ డే సందర్భంగా బూజునూర్ స్కూల్ కాంప్లెక్స్ స్కూల్స్ అప్పర్ ప్రైమరీ స్కూల్స్ ఎనిమిది పాఠశాలల నుండి మూడు నాలుగు ఐదు తరగతులకు చెందిన విద్యార్థులు వివిధ రకాల పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు న్యాయ నిర్ణేతలుగా ఏ సంపత్, జి కుమారస్వామి, మండల ఎంఈఓ, జడ్పీహెచ్.ఎస్ భూ కాంప్లెక్స్ మేడం మాలతి ఘనంగా నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు రాములు, కాంప్లెక్స్ హెచ్ఎం మాలతి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ మూసివేత



దండేపల్లి,మార్చి 3 (ప్రజా దర్బార్) : చంద్రగ్రహణాన్ని పురస్కరించు కుని దండేపల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన గూడెం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని మూసివేసన్నట్లు ఆలయ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు.గ్రహణ సమయం కంటే ముందే ఆలయ గర్భాలయ తలుపులను మూసివేశారు.గ్రహణ సమయంలో నిర్వహించే నిత్య కళ్యాణాలు, వ్రతాలు, ఇతర ప్రత్యేక పూజలను రద్దు చేశారు.గ్రహణం పూర్తయిన తర్వాత ఆలయాన్ని సంప్రదాయబద్ధంగా సంప్రోక్షణ చేసభక్తులకు దర్శనం కల్పించడం జరుగుతుందని భక్తులు సహకరిం చాలని ఆయన కోరారు.

# ఆమనగల్లు లో హోలీ పండుగ రంగురంగులతో చల్లుకుంటూ హోలీ జరుపుకున్న ప్రముఖులు తల్లోజి ఆచారికౌన్సిలర్ పాపీ శెట్టి రామకృష్ణ. పాలకమండలి నాయకులు



ఆమనగల్ ప్రతినిధి మార్చి 2 ప్రజా దర్బార్:ఆమనగల్ మున్సిపాలిటీ రాధాకృష్ణ పండుగగా హోలీని అభివర్ణిస్తారని ప్రతి సంవత్సరం పౌర్ణమి హోలీ పండుగ జరుపుకోవడం జరుగుతుందని అందరూ కులమత బేధాలు లేకుండా హోలీ పండుగ జరుపుకోవడం జరుగుతుందని అందరూ కలిసి నుంచి రంగులతో ఆడుకునే పండుగ హోలీ జరుపుకోవడం జరుగుతుంది కౌన్సిలర్ పాపిశెట్టి రామకృష్ణ ఆమనగల్ అధికారులతో ప్రజలతో నాయకులు హోలీ పండుగ జరుపుకోవడం జరిగినది

# తంగడపల్లిలో ఉచిత వైద్య శిబిరం -- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి




చేవెళ్ల,మార్చి 02 (ప్రజాదర్బార్): ఈ నెల 04న తంగడపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రి సూపరిండెంట్ డా.రామకృష్ణారెడ్డి తెలిపారు.మోకాలు నొప్పులు, షుగర్, బీపీ, థైరాయిడ్ వంటి సమస్యలతో పాటు ఎముకలు, కీళ్ల వ్యాధులతో బాధపడుతున్న వారి కోసం పట్నం మహేందర్ రెడ్డి జనరల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో బుధవారం నిపుణులైన ఆర్థోపెడిక్ వైద్యులు పాల్గొని రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నారని చెప్పారు.ఎముకలు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గత ఆరు నెలల కాలంలో మోకాలు,తుంటి ఎముక మార్పిడి వంటి 45 శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు.జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్ నిపుణులు అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు..

# వెలమ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో హెూలీ వేడుకలు




జగిత్యాల, మార్చి03,(ప్రజాదర్బార్)జగిత్యాల జిల్లా వెలమ సంక్షేమ మండలి, జగిత్యాల ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో సుమారు 150 మంది సభ్యులు పాల్గొన్నారు వెలమ సంక్షేమ సంఘం సభ్యులు ఒకరికొకరు రంగులు చల్లుకొని సంబరాలు జరుపుకున్నారు. చిన్నలు పెద్దలు అందరు రంగులు చల్లుకుని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు సంక్షేమ సంఘం సభ్యులు మాట్లాడుతూ హోలీ అందరి జీవితాల్లో రంగుల మయం కావాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. హోలీ సంబరాల్లో పాల్గొన్న వెలమ సంక్షేమ సంఘం సభ్యులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోవెలమ సంక్షేమ మండలి, జగిత్యాల ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో సుమారు 150 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు .సాగర్ రావు,ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రావు కోశాధికారి కృష్ణా రావు ఉపాధ్యక్షులు దివాకర్ రావు,కమలాకర్ రావు, సంయుక్త కార్యదర్శులు రవీందర్ రావు ,ప్రశాంత్ రావు కార్యవర్గ సభ్యులు సురేందర్ రావు ,అనిల్ రావు, అజయ్ రావు, ప్రవీణ్ రావు ,రాంప్రసాద్ ,సురేందర్ రావు మాజీ అధ్యక్షులు రామ్ చందర్ రావు పాల్గొన్నారు.

# హోలీ సంబరాల్లో జగిత్యాల పాత్రికేయులు



జగిత్యాల, మార్చ్03,(ప్రజాదర్బార్)జగిత్యాల పాత్రికేయులు హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద పాత్రికేయులు ఒకరికొకరు రంగులు చల్లుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొని ఎస్పీ అశోక్ కుమార్, డీఎస్పీ రఘు చందర్, జిల్లాలోని పోలీసు అధికారులకు రంగులు చల్లి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ను కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. హోలీ అందరి జీవితాల్లో రంగుల మాయం కావాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. హోలీ సంబరాల్లో పాల్గొన్న పాత్రికేయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు,సంపూర్ణ చారి యూనియన్ బాధ్యులు హరికృష్ణ, వేణుగోపాల్, నరేష్, రాజిరెడ్డి, మనోజ్, ప్రదీప్, శ్రీధర్ రావు, దేవేందర్, లక్ష్మారెడ్డి,హరీష్, శ్రీనివాస్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మూగ జీవానికి వైద్యం అందించిన విజయ్ మానవత్వానికి నిదర్శనం లక్ష్మీకాంతారావు

సత్తుపల్లి, ఫిబ్రవరి03, ప్రజాదర్బార్ న్యూస్ మానవత్వానికి నిదర్శనంగా పద్మనాభుని లక్ష్మీకాంతారావు కాగా, మూగ జీవానికి వైద్యం అందించే ప్రాణాలు కాపాడిన విజయ్ కుమార్ సమాజంలో నిలువెత్తుగా నిదర్శనంగా నిలిచారు. వివరాలు ఇలా... కాకర్లపల్లి రోడ్లో గల పద్మనాభుని లక్ష్మీకాంతా రావు కిరాణా షాపులో సోమవారం సాయంత్రం చిన్న వానరం పిల్ల కరెంట్ షాక్ గురై ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుచున్నది. గమనించిన కిరణా షాప్ యజమాని దానిని తన గదిలోకి తీసుకొచ్చి క్రింద మ్యాట్ వేసి, దానికి కొంచెం ఆహారం ఏర్పాటు చేశారు. తెల్లవారి గమనించిన కాంతారావు వానరం ప్రాణాపాయ స్థితిలో ఉండటంతో వెంటనే వెటర్నరీ అసిస్టెంట్ చేపల విజయ్ కుమార్ కు ఫోన్ చేశారు. వెంటనే స్పందించిన



విజయ్ వానరానికి వైద్యం అందించి ఆహారాన్ని అందించి ప్రాణాపాయ స్థితి నుండి కాపాడినారు.

# ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





ప్రజా దర్బార్ మహేశ్వరం మార్చ్ 3 రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరికీ రంగుల పండుగ హోలీ,మీ అందరీ జీవితాలను రంగులతో నింపాలని కోరుకుంటూ..ఈ హోలీ నాడు మీ కష్టాలన్నీ తొలగించాలని.మీ జీవితం అనందమయం కావాలని అకాంక్షిస్తూ.. ప్రజలు అందరికీ హృదయపూర్వక హోలీ శుభాకాంక్షలు. తెలుపుతూ.మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి. హోలీ పండుగ అంటే హోలీ కేవలం రంగుల పండుగ మాత్రమే కాదు --- ధర్మం అధర్మంపై విజయం సాధిస్తుందని, సత్యం అసత్యంపై గెలుస్తుందని, భక్తి అన్ని అడ్డంకులను అధిగమిస్తుందని గుర్తు చేసే శాశ్వత సందేశం.ప్రతి కుల మత భేదం లేకుండా జరుపుకునే ఈ పండుగ కేవలం ఆనందం సంతోషం మే కాకుండా హోలీకా దహనం పవిత్ర అగ్నిజ్వాలల్లో మన దుఃఖాలు అసూయ ద్వేషం. కక్ష అహంకారం అన్ని దగ్ధం అవ్వాలని కోరుకుంటున్నాను ఈ పండుగ మన ఆలోచనలను పవిత్రం చేసి మన ఆత్మను పునర్జీవంగా చేయాలని ఆకాంక్షిస్తున్నాను మీ జీవితంలో సంతోషం ఐశ్వర్యం ఆనందం శుభమంగళాలు నిండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను మీకు మరియు మీ కుటుంబ సభ్యులకు ఆనందభరితమైన ఆశీర్వాద పూరితమైన హోలీ పండుగ శుభాకాంక్షలు మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు మాజీ మంత్రి శాసనసభాపక్ష బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరి కి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను ఈ హోలీ పండుగ సందర్భంగా ప్రజలందరికీ ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఈ హోలీ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము

# కాలువ ఇలా.....! నీరు పారేదెలా....?



పజాదర్బార్ మాగనూర్(మార్చ్ 3):- మాగనూర్ మండల కేంద్రంలో సంగంబండ డ్యాం నుంచి పరిసల గ్రామాల పంట పొలాలకు నీరు సరఫరా చేసే కాలువలో పిచ్చి మొక్కలు మొలచి నీరు పారడానికి వీలు లేకుండా తయారయ్యింది.దాదాపుగా పదిహేను నుంచి ఇరవై కిలోమీటర్ల మేర ఉన్న కాలువ మొత్తం పిచ్చిమొక్కలు ముళ్ళ చెట్లు వ్యాపించి చాలా అధ్వానంగా తయారయ్యింది,దీనివల్ల కాలువ పరివాహక ప్రాంతాల్లో ఉన్న రైతులు నీరు అందక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు.ఇది ఇలాగే కొనసాగితే కాలువ వట్టిపోయి నీరు లేక ప్రజల పంటపొలాలు కూడా ఎండిపోయే దశకు చేరుకోవచ్చు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సంబంధితఅధికారులు స్పందించి త్వరితగతిన కాలువలో మొలచిన పిచ్చి మొక్కలను తొలగించి సకాలంలో పంటకు నీటి సదుపాయం అందించాలని గ్రామ రైతులు కోరుతున్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ని కలిసిన బిజెపి నాయకులు,



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి,3,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ని హోలీ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఇంచార్జ్ నందనం దివాకర్,మరియు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగ శ్రీనివాస్ గౌడ్,బుర్ర మణి కంఠ,మంగేష్, భానుచందర్, శ్రీధర్ వర్మ, శివరాజ్, పాల్గొన్నారు,

# అంగరంగ వైభవంగా లక్ష్మీ నరసింహా స్వామి కళ్యాణ మహోత్సవం



నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్: ,నడిగూడెం మండలం 190 సర్వే నంబరు లో ఉన్న గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహాస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నడిగూడెం ,మునగాల మండలాలకు చెందిన భక్తులు వేలాది గా పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు , ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వేలాదిమంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రామాపురం, బారాకత్ గూడెం, కృష్ణానగర్ కు చెందిన సర్పంచులు, వివిధ హోదాలలో ఉన్న ప్రజాప్రతినిధులు భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చారు. కళ్యాణ మహోత్సవంలో భాగంగా, 10 జంటలు పీటలపై కూర్చొని ,వేద పండితుల సమక్షంలో కళ్యాణ మహోత్సవం జరిగింది.

# వార్డులో ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి 23 వ వార్డు కౌన్సిలర్ వాడపల్లి రంగమ్మ

కోదాడ,మార్చి03(ప్రజాదర్బార్):23 వ వార్డులో ప్రజా సమస్యలపై వార్డు కౌన్సిలర్ వాడపల్లి రంగమ్మ ప్రత్యేక దృష్టి సారించారు.ఎన్నికల ముందు వార్డు ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ వార్డు ప్రజల సమస్యలను విన్నవించిన వెంటనే స్పందిస్తున్నారు.మంగళవారం తక్ ధీర్ టీ స్టాల్ బజారులో డ్రైనేజీ కాలవలో సరిగా మురికి నీరు పారక రోడ్డుపై నీరు పారి వాసనతో ఇబ్బంది పడుతున్న దుకాణదారులు,అక్కడి నివాసితుల సమస్యను గుర్తించి మున్సిపాలిటీ సిబ్బందితో కాలువ పూడిక తీపించి మురికి నీరు నిల్వ ఉండకుండా సాఫీగా వెళ్లేటట్టు చేపించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ వాడపల్లి రంగమ్మ మాట్లాడుతూ వార్డు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, వార్డు ప్రజల అందరి సహకారంతో వార్డులో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. అభివృద్ధే ధ్యేయంగా వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి పాండు, వాడపల్లి స్టాలిన్ ,గౌతమ్ ,స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఏళ్లుగా రిపేర్ లేని రోడ్డు!

పూణె: మన భారతదేశంలో కొన్ని ప్రయాణాలు చేసేటప్పుడు గతుకుల రోడ్లు.. డ్యామేజ్ అయినా రహదారులు కనిపిస్తూ ఉంటాయి. అయితే కొత్తగా వేసిన రోడ్డు సైతం కొన్ని రోజుల తర్వాత వెంటనే గుంతలు పడడం లేదా డ్యామేజ్ అవ్వడం జరుగుతుంది. కానీ పూణె లోని ఓ రోడ్డు 48 సంవత్సరాల కిందట వేయగా.. ఇప్పటి వరకు ఆ రోడ్డు చెక్కుచెదరకుండా ఉంది. అంతేకాకుండా 2.5 కిలోమీటర్ల వరకు ఒక్క గుంత కూడా కనిపించదు. అసలు విషయం ఏంటంటే ఈ రోడ్డు నిర్మించే ముందే కాంట్రాక్టర్లు ప్రభుత్వానికి ఒక సవాలు విసిరారు. 10 సంవత్సరాల వరకు ఈరోడ్డుపై ఒక్క గుంతఉన్న కూడా తిరిగి రోడ్డు మొత్తం వేస్తామని అన్నారు.. కానీ48 సంవత్సరాల వరకు ఆ రోడ్డు నాణ్యతతో ఉంది. ఇంతకీ ఆరోడ్డు పూణేలో ఎక్కడ ఉంది? దీనిని నిర్మించింది ఎవరు? ఆ తర్వాత వీరికి జరిగిన నష్టం ఏంటిపూణేలోని జంగ్లీ మహారాజ్ రోడ్..దీనినే ప్రస్తుతం ఏఓరోడ్డు అని పిలుస్తున్నారు. శివాజీ నగర్ నుంచి దక్కన్ జింఖానా వరకు 2.5 కిలోమీటర్ల వరకు 6రోడ్డు కనిపిస్తుంది. దీనిని 1976 జనవరి లో ప్రారంభించారు. 1972లో మహారాష్ట్రలో కరువు, మరదల కార ణంగా పూణేలోని చాలా ప్రాంతాల్లో రోడ్లు ధ్వంసం అయ్యాయి. ఆ సమయంలో కొందరు రాజకీయ నాయకులుమాట్లాడుతూ ముంబైలోని రోడ్లు ఎన్నో వరదలు వచ్చినా కూడా తట్టుకొని ఎందుకు ఉంటు న్నాయి? అన్న ప్రశ్నలు లేవనెత్తారు. దీంతో ముంబైకి చెందిన రెకాండో అనే సంస్థ హార్ట్ మిక్స్ హాట్ ఎతిలీ అనే టెక్నాలజీతో రోడ్లను నిర్మిస్తుందని కొందరు చెప్పారు. ఈ రికనీడో సంస్థను పార్శి సోదరులు నడిపేవారు. ఈ విషయం తెలుసుకున్న పూణేలోని కార్పొరేటర్ శ్రీకాంత్ శిలోరే పట్టుదలతో పార్శ బ్రదర్స్ కు శివాజీ నగర్ రోడ్డు కాంటాక్ట్ గా అప్పగించారు. అయితే వారు కాంటాక్ట్ లో పేర్కొన్న ప్రకారం.. 10 సంవత్సరాల వరకు రోడ్డు నాణ్యత దెబ్బతింటే తిరిగి పూర్తిగా నిర్మిస్తామని సవాల్ విసిరారు. వీరుఈరోడ్డు నిర్మించే సమయంలో నాణ్యతను ఉపయోగించిహాట్ ఎతిలీ టెక్నాలజీని ఉపయోగించారు. భవిష్యత్తులో కేబుల్స్,తుఫాను వంటి నీటి కాలువల కోసం రోడ్డు అంచున ప్రత్యేకంగా డక్టులను ఏర్పాటు చేశారు.ఈ విధంగా వారు వేసిన రోడ్డు 48 సంవత్సరాల వరకు నాణ్యతతో కూడుకొని ఉంది. ఇప్పటివరకు ఈరోడ్డుపై ఎక్కడ గుంత ఏర్పడలేదు. 2010లో స్వల్ప మరమ్మతులు మినహా రోడ్డుకు నిర్వహణ ఖర్చులు ఎక్కడ అవసరం పడలేదు. అయితే దురదృష్టం ఏంటంటే ఈ ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాత రికండో కంపెనీకి మళ్లీ కొత్త ప్రాజెక్టు రాలేదు. పార్శ బ్రదర్స్ వయసు ఎక్కువగా కారణంగా వారు మరో ప్రాజెక్టు చేపట్టలేదు అన్న ప్రచారం ఉంది. ఇటీవల వేసిన చాలా రోడ్లు, బ్రిడ్జిలు ఏడాది తిరగకముందే నాణ్యతను దెబ్బతింటున్నాయి. అలాంటి వారికి ఈ ఏఓ రోడ్డు స్ఫూర్తిదాయకమని చెప్పవచ్చు.

# మరో కొత్త ఆర్వోబీ..!

విజయవాడ, : ఆంధ్రప్రదేశ్‌లో మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణం వేగం పుంజుకుంది. కేంద్ర ప్రభుత్వం సహకారంతో పలు జాతీయ రహదారుల నిర్మాణాలు, రైల్వే ప్రాజెక్టులు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే మరో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్రం నుంచి ఆమోదం లభించింది. విజయవాడ వాంబేకాలనీ వాసుల చిరకాల కోరికను నెరవేరుస్తూ వాంబే కాలనీ- మధురానగర్ మధ్యన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో వాంబే కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు మౌలిక వసతుల ప్రాజెక్టులకు మోక్షం కలుగుతున్న సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం సహకారంతో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు ప్రాజెక్టులలో కదలిక వస్తోంది. ఈ క్రమంలోనే విజయవాడ ఈ కాలనీలో నివసించేపేదలు, కూలీల కల ఎట్టకేలకు నెరవేరనుంది. మధురానగర్ - వాంబేకాలనీ మధ్య లిమిటెడ్ హైట్ సబ్ వే (రైల్వే అండర్ బ్రిడ్జి) నిర్మించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో త్వరలోనే లిమిటెడ్ హైట్ సబ్ వే నిర్మాణానికి సంబంధించి అడుగులు పడనున్నా యి.అజిత్ సింగ్ నగర్, వాంబేకాలనీలలో నివసించే కూలీలు, నిరుపేదలు పనుల కోసం విజయవాడ నగరంలోకి రావాలంటే అవస్థ లు పడాల్సి వస్తోంది. సుమారు 50 వేల మంది కూలీలు, కార్మికులు విజయవాడలోకి రావాలంటే వాంబేకాలనీ- దేవీనగర్ మధ్య ఉన్న రైల్వేట్రాక్‌నుదాటాల్సి వస్తోంది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నిత్యం ఈ రైల్వేట్రాక్ దాటుతూ రాకపోకలు సాగిస్తున్నారు. విజయవాడ- విశాఖ రైల్వేలైన్ దాటి దేవీనగర్, మధురానగర్ మీదుగా నిత్యం ఎంతోమంది రాకపోకలు సాగిస్తున్నారు. ఈ ట్రాక్ సుమారుగా పది అడుగుల ఎత్తు ఉండటంతో మహిళలు, చిన్నారులు చాలా ఇబ్బంది లు పడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో పలుసార్లు ప్రమాదాలు కూడా జరిగాయి.దీంతో ఈసమస్యను పరిష్కరించాలని, రైల్వే అండర్ బ్రిడ్జిని నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎంపీ కేశినేని చిన్ని ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఈ అంశం మీద రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు లేకూడా రాశారు. ఈ లేఖపై స్పందించిన రైల్వే మంత్రి.. వాంబే కాలనీ- మధురానగర్ మధ్య లిమిటెడ్ హైట్ సబ్ వే నిర్మాణానికి ఆమోదం తెలిపారు. ఈ మేరకు విజయవాడ ఎంపీ కేశినేని చిన్నికి లేఖ ద్వారా సమాచారం అందించారు.లిమిటెడ్ హైట్ సబ్ వే ( రైల్వే అండర్ బ్రిడ్జి) నిర్మాణానికి సంబంధించిన డిజైన్, డ్రాయింగ్ పనులు ప్రారంభించామని.. లేఖలో వివరించారుఈ నిర్మాణం పూర్తి అయితే అజిత్ సింగ్ నగర్ ఫ్లైఓవర్ మీద భారం తగ్గుతుంది. అలాగే వేలాది మందికి ప్రయోజనం చేకూరనుంది. మరోవైపు చిరకాల స్వప్నమైన రైల్వే అండర్ బ్రిడ్జి పనులకు కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో వాంబే కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

# బార్ల వైపు చూడని జనం..!




గుంటూరు, : ఆంధ్రప్రదేశ్ లో కొత్త బార్ల పాలసీకి స్పందన కొరవడింది. ఆశించిన రీతిలో దరఖాస్తులు అందకపోవడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆందోళన చెందుతున్నారు. లైసెన్సు ఫీజు భారీగా తగ్గించినప్పటికీ దరఖాస్తుదారులు ముందుకు రాకపోవడానికి కారణాలపై ఎక్సైజ్ అధికారులు ఆరా తీస్తున్నారు. నిజానికి ఏపీలో బార్ల లైసెన్స్ ల కోసం ఎప్పుడూ ఎగబడతారు. బార్లకు సమయం కూడా ప్రభుత్వం పెంచడంతో గిరాకీ పెరిగే అవకాశముంది. అత్యధిక లాభాలను ఆర్జించే అవకాశాలున్నాయి. అయినా సరే ఎందుకో గాని ఈసారి బార్ల లైసెన్సుల కోసం దరఖాస్తులు అతి తక్కువ రావడంతో దీనిపై ఎక్సైజ్ అధికారులు కింది స్థాయి అధికారులతో మాట్లాడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 840బార్లకు ఎక్సైజ్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈరో జుతో దరఖాస్తు గడువు ముగియనుంది. అయితే ఇప్పటి వరకూ వచ్చిన దరఖాస్తులు కేవలం తొంభయి మాత్రమేనని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ఇంత తక్కువ దరఖాస్తులు వస్తే లాటరీ వేయడం కూడా కష్టమేనని ఎక్సైజ్ శాఖ అధికా రులు భావిస్తున్నారు. మద్యం వ్యాపారులు ఎక్కువ మంది ఉత్సాహం చూపడానికి గల కారణాలను అన్వేషించడంలో ఎక్సైజ్ శాఖ అధికారులు ఉన్నారు. నిజంగా ఇది ఆశ్చర్యానికి గురి చేస్తుందంటున్నారు. దీనికి ప్రధాన కారణం అధికార పార్టీ ఎమ్మెల్యేల వత్తిడి కూడా కొంత ఉందన్న ఆరోపణలు వస్తున్నాయి. అదే సమయంలో ఎనిమిది జిల్లాల్లో ఒక్క దరఖాస్తు కూడా రాకపోవడంతో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆందోళనలో ఉన్నారు. అనంతపురం, కోనసీమ, అనకాపల్లి, తూర్పు గోదావరి, నెల్లూరు, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. గుంటూరు, ప్రకాశం,విజయవాడ వంటి ప్రాంతాల్లోనూ తక్కువ దరఖాస్తులు వచ్చాయంటున్నారు. అయితే బెల్ట్ షాపులు పెరిగిపోవడంతో పాటు వైన్ షాపులనే మినీ బార్లుగా మలచి వ్యాపారాలను నిర్వహిస్తుండటంతో తాము బార్లకు లైసెన్సు ఫీజు చెల్లించి అనుమతులు పొందినా గిరాకీ రావడం కష్టమేనని భావించి వెనక్కు తగ్గి ఉంటారని అనుమానిస్తున్నారు. మరొకవైపు వ్యాపారులు సిండికేట్ అయ్యారన్న సందేహాలు కూడా ఉన్నాయి.ఎక్సైజ్ శాఖ తీసుకువచ్చిన కొత్త విధానం తమకు అనుకూలంగా లేదనీ.. దానివల్ల తమకు గిట్టుబాటు కాదని వ్యాపారులు ఆసక్తి చూపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతీ బార్‌కు కనీసం 4దరఖాస్తులు వస్తేనే లాటరీ తీస్తామనే రూల్ పెట్టడం తో.. అదనపు ఏఆర్ఈటీ 15 శాతాన్ని తొలగించకపోవడం కూడా వ్యాపారులు లైసెన్స్‌లకు అప్లై చేసుకోకపోవడానికి ఒక కారణంగా భావిస్తున్నారు. మరోవైపు.. ఇప్పటికే ఏపీలో మద్యం దుకాణాలకు అనుబంధంగా పర్మిట్ రూమ్‌లను ఏర్పాటు చేసుకునేం దుకు ఇటీవలె ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. అంతేకాకుండా రూ.99కిదొరికే క్వార్టర్ మద్యాన్ని బార్‌లలో అమ్మడానికి వీలులేదనే నిబంధన కూడా తీసుకువచ్చింది.ఎన్టీఆర్ జిల్లాలో130 బార్‌లు ఉండగా.. కేవలం 10 బార్‌లకే దరఖాస్తులు వచ్చాయి. గుం టూరు జిల్లాలో 110కి గానూ బార్‌లకు మాత్రమే 4 లేదా అంతకంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. కర్నూలు జిల్లాలో 2బార్‌లకు 6 బార్లకు మాత్రమే 4 లేదా అంతకుమించి అప్లికేషన్లు వచ్చాయి.మొత్తం 3,332 మంది రూ.10వేలు ప్రాసెసి ంగ్‌ఫీజు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారనీ..వారంతా అప్లికేషన్ చేసుకు న్నారని ఎక్సైజ్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ నెల 30వ తేదీన ఉదయం 8 గంటల నుంచి లాటరీ తీసే ప్రక్రియ మొదలు అవుతుందని ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిషాంత్ కుమార్ వెల్లడించారు.

# ఏఐతో ఉద్యోగాల తొలగింపు..

## సీనియర్లను పక్కనపెట్టి జూనియర్లతో పని.. వైరల్ అవుతున్న రెడిట్ పోస్ట్!



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వల్ల ఉద్యోగాలు పోతాయనే భయాలు నిజమవుతున్నాయి. ఖర్చులు తగ్గించుకునేందుకు, లాభాలు పెంచుకునేందుకు కంపెనీలు ఏఐని వేగంగా అందిపుచ్చుకుంటున్నాయి.ఈ క్రమంలో ఉద్యోగుల తొలగింపు పర్వం ఇప్పటికే మొదలైందని చాటిచెబుతున్న ఓ రెడిట్ పోస్ట్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో ప్రకంపనలు సృష్టిస్తోంది. 'ఇండియన్ వర్క్‌ప్లేస్' అనే రెడిట్ గ్రూపులో "ఏఐరీప్లేస్‌మెంట్ ఈజ్ రియల్" (ఏఐతో తొలగింపు నిజం) అనే పేరుతో ఓయూజర్ పెట్టిన పోస్ట్ వైరల్ అయింది. తన కంపెనీలో సీనియర్,మధ్యస్థాయి ఉద్యోగులను తొలగించి,వారి స్థానంలో కేవలంఅనుభవం లేని అసోసియేట్లు, ఇంటర్న్‌లను మాత్రమే ని యమించుకోవాలని తమ సీఈఓ భావిస్తున్నారని ఆ యూజర్ పేర్కొన్నారు. ఇందుకోసం ఏకంగా 15 నుంచి 20 ఏఐ టూల్స్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కంపెనీ అభివృద్ధి చేసిన ఏఐ టూల్‌ను వాడటం లేదనే కారణంతో, అవార్డులు గెలుచుకున్న ఓ టాప్ పెర్ఫార్మర్‌పై సీఈఓ దాదాపు రెండు గంటల పాటు ఒత్తిడి చేశారని ఆ పోస్టులో వెల్లడించారు. ఇప్పటికే కంపెనీలోని చాలా మందిటీమ్ లీడ్స్,ఆర్కిటెక్టులను తొలగించారని, ఇక అంతా ముగి సిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పోస్ట్ వైరల్ కావడంతో, నెటిజన్లు భిన్నరకాలుగా స్పందిస్తున్నారు. ఏఐ మోజులో పడి కంపెనీలు ఉద్యోగులను తొలగించడం సరైన పద్ధతి కాదని, ఇది భవిష్యత్తులో తిప్పికొడుతుందని పలువురు హెచ్చరిస్తున్నారు. "ఏఐ రాసిన కోడ్‌ను అర్థం చేసుకోవడానికి, దాన్ని సరిచేయడానికి మళ్లీ నిపుణులైన టెకీలు అవసరమవుతారు" అని ఒకరు కామెంట్ చేయ గా, "కొన్నేళ్ల తర్వాత జూనియర్లు, ఏఐ కలిసి సృష్టించిన అయోమ యాన్నిసరిచేయడానికి మళ్లీ సీనియర్లనే నియమించుకోవాల్సి వస్తుం ది" అని మరొకరు అభిప్రాయపడ్డారు. మంచి డ్రైవర్ లేకపోతే రేసు కారుతో పరుగుపందెం గెలవలేమని, అలాగే నిపుణుడైన డెవలపర్ లేకుండా ఏఐతో గొప్ప ఉత్పత్తులను సృష్టించడం అసాధ్యమని ఇంకొందరు పేర్కొన్నారు.కాగా, గత వారం అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ కూడా ప్రస్తుత ఏఐ క్రేజ్‌ను ఒక 'పారిశ్రామిక బబుల్' (పారిశ్రామిక బుడగ)గా అభివర్ణించడం గమనార్హం.

# అందరూ మిత్రులే...

విజయవాడ: ఏ రాష్ట్రంలోనైనా ప్రాంతీయ పార్టీలు ప్రత్యర్థులుగా ఉంటూ కేంద్రంలో ఉన్న ప్రభుత్వాన్ని ఒకరు మద్దతిస్తే, మరొకరు వ్యతిరేకిస్తారు. కానీ ఏపీ రాజకీయాల తీరు వేరు. 2014 లో రాష్ట్ర విభజన జరిగిన నాటి నుంచి ఇక్కడ ప్రధాన ప్రాంతీయ పార్టీలైన తెలుగుదేశం, వైసీపీలు కేంద్రంలో ఉండే బీజేపీ వైపు నిలుస్తున్నాయి. 2014 ఎన్నికల్లో టీడీపీనేరుగా బీజేపీతో పొత్తు పెట్టుకుని రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. అదే సమయంలో ప్రతిపక్షంగా ఉన్న వైసీపీ కూడా కేంద్రంలో ఉన్నబీజేపీకి అనేక సందర్భాల్లో మద్దతుగా నిలిచింది. ఇక నాడు ప్రారంభమయిన దోస్తీనేటి వరకూ కొనసాగుతూనే ఉంది. 2014లో కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలను ఏర్పాటు చేసిన టీడీపీ, బీజేపీలు తర్వాత విభేదాలతో విడిపోయాయి. ఎన్డీఏ నుంచి టీడీపీ బయటకు వచ్చేసింది. 2019ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రావడంతో నాడు బీజేపీని వ్యతిరేకించిన చంద్రబాబు దాదాపు ఐదేళ్లు ఢిల్లీకి వెళ్లలేదు. 2019 ఎన్నికల ఫలితాల తర్వాత బీజేపీ పట్ల టీడీపీ సాఫ్ట్ కార్నర్ గావ్యవరిస్తూ వచ్చింది. అంతేకాదు టీడీపీకి చెందిన రాజ్యసభ సభ్యులు నలుగురు బీజేపీలోకి వెళ్లిపోయారు. ఇక అప్పటి నుంచి నాడు అధికారంలో ఉన్న వైసీపీ, ప్రతిపక్షంలో ఉన్న టీడీపీ కూడా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి మద్దతిస్తూ వస్తుంది. 2018 లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న టీడీపీ చివరకు 2019 లో ఫలితాల తర్వాత మాత్రం తిరిగి బీజేపీకి దగ్గరయ్యే ప్రయత్నం చేసింది.

# బొండాకు ఫ్రస్టేషన్ ఎందుకు

విజయవాడ, : టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు జనసేన అంటే పడటం లేదా ఆయన అసెంబ్లీ సమావేశాల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేయడాన్ని అనేక కోణాల్లో విశ్లేషణలు వెలువడుతున్నాయి. బొండా ఉమామహేశ్వరరావు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి రెండో సారి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే ఆయన ఈసారి మంత్రి పదవిని ఆశించారు. కానీ జనసేనతో పాటు టీడీపీలో ఉన్న కాపు సామాజికవర్గం నేతలకు ఎక్కువ మంత్రి పదవులు ఇవ్వాల్సి రావడంతో బొండా ఉమామహేశ్వరరావుకు తాను ఆశించినట్లు మంత్రి పదవి దక్కలేదు. భవిష్యత్ లోనూ దక్కుతుందన్న గ్యారంటీ మాత్రం కనిపించడం లేదు సామాజికవర్గం.. జిల్లా కోటాలో... ఎందుకంటే బొండా ఉమామహేశ్వరరావు కాపు సామాజికవర్గం కావడంతో పాటు కృష్ణా జిల్లా కావడంతో జిల్లా కోటాలో, సామాజికవర్గం కోటాలో ఆయనకు మంత్రి పదవి దక్కే అవకాశాలు భవిష్యత్ లో లేవన్నది అంచనా. ఎందుకంటే పొంగూరు నారాయణకు ఖచ్చితంగా కేబినెట్ లో కీలకంగా ఉంటారు. అదే సమయంలో కృష్ణా జిల్లా నుంచి ఇతర సామాజికవర్గానికి చెందిన నేతలకు మాత్రమే మంత్రి పదవి ఇవ్వాల్సి ఉంటుంది. అయితే జనసేన వల్లనే తనకు మంత్రి పదవి దక్కలేదన్న అక్కసు ఆయనలో స్పష్టంగా కనిపిస్తుంది. టీడీపీలో ఒక సంప్రదాయం ఉంది. ఏ సామాజికవర్గం వారిని ఆ సామాజికవర్గం వారి చేతనే విమర్శలు చేయిస్తారు. అలాడే టీడీపీ అధినాయకత్వం ఆదేశాల మేరకు అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారా లేక ఆయన సొంతంగా తీసుకున్న నిర్ణయమా అన్నది తేలాల్సి ఉంది. కాలుష్య నియంత్రణ మండలి విభాగానని కూడా చూస్తున్న పవన్ కల్యాణ్ ను నేరుగా విమర్శించకపోయినా ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిత్వ శాఖపై విమర్శలు చేయడంతో జనసైనికులు మండిపడుతున్నారు. గతంలో అంటే 2019 లో కాపు సామాజికవర్గం టీడీపీ నేతగా బొండా ఉమామహేశ్వరరావు పవన్ కల్యాణ్ పై చేసిన విమర్శలను ఈ సందర్భంగా జనసైనికులు గుర్తు చేస్తున్నారు. అయితే దీనిపై పవన్ కల్యాణ్ కూడా ఒకింత సీరియస్ గానే ఉన్నట్లు కనపడుతుంది. ఈ విషయంలో ఆయన పర్యావరణ శాఖ అధికారుల నుంచి పూర్తి వివరాలను ఇప్పటికే తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు దీనిపై ఒక రిపోర్టు ఇవ్వడానికి ఆయన సిద్ధమవుతున్నట్లు కనపడుతున్నారని అంటున్నారు.

బొండా ఉమామహేశ్వరరావు తన నియోజకవర్గం పరిధిలో ఒక కంపెనీపై కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేయడమే కాకుండా, న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించారని చెబుతున్నారు. కాలుష్యం వెదజల్లుతున్న ఆ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని కాలుష్య నియంత్రణ మండలిని ఆ కంపెనీకి నోటీసులు ఇవ్వడమే కాకుండా చర్యలకు కూడా సిద్ధమవుతున్న సమయంలో తిరిగి ఫిర్యాదు చేసిన బొండా ఉమామహేశ్వరరావు చర్యలు తీసుకోవద్దని కోరినట్లు పవన్ కల్యాణ్ కు ఇచ్చిన నివేదికలో అధికారులు తెలిపినట్లు సమాచారం. అంటే ఇక్కడ ఏదో జరిగిందని పవన్ కల్యాణ్ కూడా అనుమానిస్తూ దీనిపై చంద్రబాబు వద్ద పంచాయతీ పెట్టాలని నిర్ణయించుకున్నారని సమాచారం.

# మార్కెట్‌కు హెచ్-1బీ సెగ!

## ఐటీ, స్థిరాస్తి రంగాల్లో అమ్మకాల ఒత్తిడి!




ఈ వారం దేశీయ స్టాక్ మార్కెట్లను హెచ్-1బీ వీసాల ఫీజు పెంపు నిర్ణయం గట్టిగానే ప్రభావితం చేయవచ్చనిపిస్తున్నది. ముఖ్యంగా భారతీయ ఐటీ రంగ సంస్థల షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోవచ్చని మెజారిటీ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీంతో లాభాల స్వీకరణకు ఆస్కారం ఉందనే చెప్పవచ్చు. నిజానికి సూచీల అప్‌ట్రెండ్‌కు గతవారం చివరి రోజునే బ్రేకులుపడ్డాయి. మదుపరులు అమ్మకాలకే పెద్దపీట వేశారు. అయినప్పటికీ అంతకు ముందు వారం ముగింపుతో చూస్తే గత వారంలోనూ సూచీలు పుంజుకున్నాయి. ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 721.53 పాయింట్లు పెరిగి 82,626.23 వద్ద ముగిసి ంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 213.05 పాయింట్లు కోలుకుని 25,327.05 దగ్గర నిలిచింది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వీసాల నిర్ణయంతో ఈ వారం మార్కెట్లపై సెల్లింగ్ ప్రెషర్ ఉండవచ్చన్న అంచనాలైతే వినిపిస్తున్నాయి. ఇక ఎప్పట్లాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, అంతర్జా తీయ పరిణామాలు ముఖ్యమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 25,000 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 24,800 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 25,600-25,800 స్థాయికి వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కష్టాలు

హైదరాబాద్,: తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలకు సుప్రీం కోర్టు విధించిన గడువు సమీపిస్తోంది. దీంతో స్పీకర్ గడ్డం పసాద్‌కుమార్ వేగంగా ప్రక్రియ చేపడుతున్నారు. తాజా చర్యలు అనూహ్యమైన మలుపును తీసుకొచ్చాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిన ఎమ్మెల్యేలపై డిఫెక్షన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో స్పీకర్ జారీ చేసిన అదనపు నోటీసులు విచారణ ప్రక్రియను వేగవంతం చేయడం రాజకీయ వర్గాల్లో చర్చలకు దారితీశాయి.2024లో బీఆర్ఎస్‌లోని పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడంతో ఫిరాయింపు వివాదం మొదలైంది. ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి (బంస్వాడ), కల్యాయాదయ్య (చేవెల్ల), ఎం. సంజయ్ కుమార్ (జగిత్యాల), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), గుడెం మహిపాల్ రెడ్డి (పటాన్‌చెరు), టి. ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), అరికేపుడి గాంధీ (సేరిలింగంపల్లి), దానం నాగేందర్ (ఖైరతాబాద్), కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్), తెల్లం వెంకట రావు (భద్రాచలం) బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచినా పార్టీ మారారు. బీఆర్ఎస్ నేతలు ఈ మార్పును ఫిరాయింపుగా భావించి చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ ఎటూ తేల్చకపోవడంతో గులాబీ నేతలు హైకోర్టు తర్వాత సుప్రీం కోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు జూలై 31, 2025 నాటి తీర్పులో స్పీకర్‌కు మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించడంతో ప్రక్రియ వేగపడింది. ఫిబ్రవరి 2025లో మొదటి నోటీసులు జారీ అయినప్పటికీ, ఎమ్మెల్యేలు తమకు బీఆర్ఎస్‌లోనే ఉన్నామని, పార్టీ మారలేదని సమాధానాలు ఇచ్చారు. ఈ సమాధానాలు బీఆర్ఎస్ నేతలకు పంపబడిన తర్వాత, ఆ పార్టీ తరపున జగదీశ్ రెడ్డి, కేపీ వివేకానంద, చింతా ప్రభాకర్ వంటి నేతలు రీజాయిండర్లు సమర్పించారు.ఆగస్టు 2025 చివరిలో స్పీకర్ అదనపు నోటీసులు జారీ చేసి, మరిన్ని ఆధారాలు సమర్పించమని ఆరుగురు ఎమ్మెల్యేలు సంజయ్, పోచారం, కలెయాదయ్య, తెల్లం వెంకట రావు, కృష్ణమోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డిని ఆదేశించారు. ఈ నోటీసులు డిఫెక్షన్ చట్టం (10వ షెడ్యూల్) ప్రకారం విచారణను లోతుగా చేయడానికి ఉద్దేశించబడ్డాయి. స్పీకర్ అడ్వకేట్ జనరల్, సీనియర్ న్యాయవేత్తల సలహాలతో ఈ చర్య తీసుకున్నారు, ఎందుకంటే మొదటి సమాధానాలు బీఆర్ఎస్ ఫిర్యాదులకు సంతృప్తి చెయ్యలేదు. ఈ అనూహ్య చర్య రెండు కారణాల వల్ల ఆసక్తికరంగా మారింది. ఒకటి, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న ఫొటోలు, విజ్ఞప్తులు వంటి ఆధారాలు.

# ల్యాబ్ టెక్నీషియన్ల పోస్టులలో నకిలీలు?



హైదరాబాద్, : తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు చేపట్టిన ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది. ముఖ్యంగా ఫేక్ ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్ల ద్వారా అనర్హులు వెయిటేజీ మార్కులు పొంది, అర్హులైన అభ్యర్థుల అవకాశాలను దెబ్బతీశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి.. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ప్రభుత్వ ఉద్యోగాలను కొల్లగొట్టే ప్రయత్నం జరుగుతోందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతేడాది సెప్టెంబర్ 11న 1,284 ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. మొత్తం 100 మార్కులలో 80 మార్కులు రాత పరీక్షకు.. మిగిలిన 20 మార్కులు ప్రభుత్వ సర్వీసులో ఉన్న వారికి వెయిటేజీగా కేటాయించారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వారికి ప్రతి ఆరు నెలలకు 2.5 పాయింట్లు, ఇతర ప్రాంతాల్లో పనిచేసే వారికి 2 పాయింట్ల చొప్పున గరిష్టంగా 20 పాయింట్లు ఇస్తారు. అభ్యర్థి గతంలో ఖచ్చితంగా 'ల్యాబ్ టెక్నీషియన్' హోదాలోనే ప్రభుత్వ ఆస్పత్రులు లేదా విభాగాల్లో పనిచేసి ఉండాలి. వేరే ఇతర హోదాల్లో పనిచేసిన వారికి ఈ వెయిటేజీ వర్తించదు.ఈ నెల 20 నుండి 22 వరకు జరిగిన కౌన్సెలింగ్ ప్రక్రియలో అసలు అక్రమాలు బయటపడ్డాయి. ఏడు జోన్ల పరిధిలో (చార్మినార్, జోగులాంబ, యాదాద్రి, రాజన్న, భద్రాద్రి, బాసర, కాళేశ్వరం) అభ్యర్థుల జాబితాను పరిశీలించిన బాధితులుగ్భ్రాంతికి గురయ్యారు. ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలల్లో పనిచేసే కాంట్రాక్టు లెక్చరర్లు, ఆర్టీపీసీఆర్ సైంటిస్టులు, టీ-హబ్ మేనేజర్లు, ల్యాబ్ అటెండెంట్లు సైతం ల్యాబ్ టెక్నీషియన్లుగా తప్పుడు సర్వీస్ సర్టిఫికెట్లు సృష్టించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. నోటిఫికేషన్‌లో సూచించిన ఫార్మాట్‌లో ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాల్సిన బాధ్యత ఉన్నత అధికారులదే. అయితే.. క్షేత్రస్థాయి లో వాస్తవాలను పరిశీలించకుండానే కొందరు అధికారులు ఈ ఫేక్ సర్టిఫికెట్లను జారీ చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.కోవిడ్ సమయంలో తాత్కాలికంగా పనిచేసిన వారు కూడా నిబంధనలకు విరుద్ధంగా సర్వీస్ మార్కులు పొందినట్లు అభ్యర్థులు ఆధారాలతో సహా నియామక బోర్డుకు ఫిర్యాదు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయా లని, వెంటనే జాబితాను ప్రక్షాళన చేసి అర్హులకు మాత్రమే నియామక పత్రాలు అందజేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.

# పలాస చేరుకున్న అభ్యుదయం సైకిల్ యాత్ర

పలాస : గంజాయి, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా యువత, ప్రజలను చైతన్య పరిచేందుకు 25 మంది పోలీసు సిబ్బంది ఉత్తరాంధ్రలోని 6 జిల్లాల పరిధిలో 1200 కిలోమీటర్ల మేర సైకిల్ యాత్ర చేపడు తున్నారు. అభ్యుదయం పేరిట చేపడుతున్న ఈ సైకిల్ యాత్ర శ్రీకాకుళం జిల్లాకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లాలోని పలాసలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఇందిరా చౌక్ నుంచి రైల్వే గ్రౌండ్ వరకు సాగిన ర్యాలీకి ఎమ్మెల్యే గౌతు శిరీష ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. అభ్యుదయం యాత్రకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది మాట్లాడుతూ డ్రగ్స్ వద్దు బ్రో.. భవిష్యత్తు ముద్దు బ్రో పేరిట పోలీసు శాఖ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నాం అన్నారు. అందులో భాగంగా సైకిల్ యాత్రను చేపట్టామన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల అలవాట్లు,వారి ప్రవర్తన పట్లదృష్టి సారించాలన్నారు. ఒకవేళ వారు మత్తు పదార్థాల బారినపడితే వారు కోలుకునేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. అదే విధంగా మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారి సమాచారా న్ని 1972 నెంబరుకు అందించాలన్నారు. తద్వారా వారికి మత్తు నుంచి విముక్తి కల్పించే వీలు కలుగుతుందన్నారు. తమ సంకల్పంలో ప్రజలంతా భాగస్వాములై డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం సాకారం చేయాలని పిలుపు నిచ్చారు. పాయకరావుపేట నుంచి ఇచ్ఛాపురం వరకు సాగుతున్న అభ్యుద యం యాత్ర ఈ నెల 29న ఇచ్ఛాపురంలో ముగియాల్సి ఉందని శ్రీకాకుళం ఎస్పీ కెవి మహేశ్వర్ రెడ్డి ఇటీవల తెలిపారు.

# భీమిలీలో వారుసుడికి లైన్ క్లియర్



విశాఖపట్టణం, : గంటా శ్రీనివాసరావు. టీడీపీలోనూ, ప్రజారాజ్యం లోనూ, కాంగ్రెస్‌లోనూ..ఎక్కడున్నా కీలక పదవుల్లో కొనసాగారు. రెండు దశాబ్ధాలకుపైగా రాజకీయాల్లో ఉన్న ఆయన ఓటమి ఎరుగని నేతగా పేరు సంపాదించారు. అయితే 2024 ఎన్నికల్లో భీమిలి నుంచి పోటీ చేసి గెలిచిన గంటా మళ్లీ మంత్రి కావాలనుకున్నారు. కానీ ఆ ఆశ నెరవేరడం లేదు. గంటాకు మంత్రి పదవి దక్కక పోవడానికి చాలా రీజన్స్ ఉన్నాయని చర్చ జరుగుతోంది.సామాజిక వర్గ సమీకరణాల్లో భాగంగా గంటాకు అమాత్య యోగం దక్కలేదని కొందరు చెబుతున్నా, అసలు అధిష్టానమే ఆయన్ను పక్కన పెట్టిందన్న టాక్ ఉంది. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీకి అంటీముట్టనట్లుగా వ్యవహరించారని ..చంద్రబాబు అరెస్ట్‌పై గంటా రియాక్ట్ కాలేదని ఆయనపై పార్టీ అధిష్టానం అసంతృప్తిగా ఉందట.టీడీపీని వీడి వైసీపీలో చేరేందుకు గంటా శ్రీనివాసరావు ప్రయత్నాలు చేశారని అప్పట్లో ప్రచారం బాగా జరిగింది. దీంతో అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ అధిష్టానం గంటాను పక్కన పెట్టేసిందన్న ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ కీలకంగా ఉన్న మంత్రి లోకేశ్ కూడా గంటాను దగ్గరకు రానివ్వడం లేదట. 2014 హయాంలో చంద్రబాబు కాకుండా లోకేశ్ నాయకత్వాన్ని అప్పట్లో గంటా మనస్ఫూర్తిగా స్వాగతించలేకపోగా, ఎడమొహం పెడమొహంగా ఉండేవారట. ఈ పరిస్థితులన్నింటినీ గమనించిన లోకేశ్ ఇప్పుడు గంటాకు మంత్రి పదవి ఇవ్వలేదనే టాక్ నడుస్తోంది.గతంలో రెండుసార్లు మంత్రి, ఓ సారి ఎంపీగా..విశాఖలో బుగ్గకారులో రయ్ రయ్‌మంటూ తన హవాను నడిపించిన గంటా, ఇప్పుడు కేవలం ఎమ్మెల్యేగా పరిమితం కాలేకపోతున్నారట. పోనీ తర్వాత ఎప్పుడైనా మంత్రివర్గ విస్తరణ జరిగితే ఛాన్స్ వస్తుందా అంటే అదీ డౌటేనని తెలిసిపోయిందట.తన సహచరులైన అయ్యన పాత్రుడు స్పీకర్‌గా, ఒకప్పుడు తాను ఎమ్మెల్యే సీటు ఇప్పించిన ఎమ్మెల్యే వంగలపూడి అనిత హోంమంత్రిగా, గాజువాక ఎమ్మెల్యేగా ఉన్న పల్లా శ్రీనివాసరావు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా బుగ్గ కార్లలో తిరుగుతుంటే..తాను మాత్రం ఎమ్మెల్యేగా మిగిలిపోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. దీంతో గంటా తన పొలిటికల్ బ్రెయిన్‌కు మళ్లీ ఇప్పుడు పని చెప్పారట. అందుకే ఇక రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టి, తన కుమారుడు రవితేజను పొలిటికల్ స్క్రీన్ మీదకు తీసుకురావాలని తహతహలాడుతున్నారని గంటా క్లోజ్ సర్కిల్స్ టాక్.నిజానికి తన కుమారుడు రవి తేజను సిల్వర్ స్క్రీన్‌పై చూడాలని గంటా కోరిక. హీరోగా సినీ రంగంలో నిలబెట్టాలని గంటా ప్రయత్నాలు చేశారు. జయదేవ్ పేరిట గతంలో రవితేజ హీరోగా సినిమా తీశారు. మెగాస్టార్ చిరంజీవితో పాటు పలువురు సినీ ప్రముఖులతో తనకున్న సన్నిహిత సంబంధాలు కలిసి వస్తాయని భావించారట. అయితే ఆ జయదేవ్ మూవీ మొదటి షోతోనే ముగిసిపోవడంతో, ఇక పొలిటికల్ ఫీల్డే బెటర్ అనే నిర్ణయానికి వచ్చారట. అప్పటి నుంచి గంటాకు తోడుగా అడపాదడపా మాత్రమే రాజకీయాల్లో రవితేజ కనిపించేవారు.ఇప్పుడు సీన్ మారింది. గంటా కంటే ఎక్కువగా ఆయన కుమారుడు రవితేజనే భీమిలిలో ఎక్కువగా కనిపిస్తున్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంచినా, తల్లికి వందనం నిధులు మంజూరు చేసినా, అన్నదాత సుఖీభవ, ఫ్రీ గ్యాస్, ఉచిత బస్ వంటి పథకాల్ని ప్రారంభించినా సరే రవితేజ యాక్టీవ్‌గా భీమిలి నియోజకవర్గంలో తిరుగుతున్నారు. అలాగే నియోజకవర్గానికి సంబంధించిన కీలక అంశాలపై రవితేజనే అధికారులతో మాట్లాడుతున్నారు. ఇటీవల ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రవితేజ దగ్గరుండి ప్రచారం చేశారు.అలాగే భీమిలి టీడీపీ, జనసేన క్యాడర్‌లో తన పట్టు పెంచుకునేందుకు, అందరికీ అందుబాటులో ఉండే ప్రయత్నం చేస్తున్నారు రవితేజ.

ఇదంతా చూస్తున్నవారికి గంటా స్కెచ్ ఏంటో అర్థమైపోయిందట. వచ్చే ఎన్నికల నాటికి తాను ఎంపీగానో మరో పదవికి వెళ్లిపోయి, తన కుమారుడుని లోకేశ్ టీమ్‌లో చేర్పించి మంత్రిని చేయాలనే ఎత్తుగడలో భాగంగానే..భీమిలిలో రవితేజను యాక్టీవ్ చేశారని అంటున్నారు. ఇటు గంటా కుమారుడిగా, అటు మంత్రి నారాయణ అల్లుడిగా కూడా రవితేజకు రాజకీయ బలగం కలిసి రాబోతుందన్న టాక్ వినిపిస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి రవితేజను అసెంబ్లీకి పంపి తర్వాత మంత్రిని చేయడం పక్కా అని గంటా అనుచరులు కూడా లెక్కలు వేసుకుంటున్నారట. మరి గంటా శ్రీనివాసరావు స్కెచ్ వర్కౌట్ అవుతుందో లేదో చూడాలి మరి.

# సర్పంచ్ లకు శిక్షణ



జయశంకర్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పుష్ప కన్వెన్షన్ లో భూపాలపల్లి నియోజకవర్గ నూతన సర్పంచుల మరియు ఉప సర్పం చుల శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథులుగా స్థానిక భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్య నారాయణ రావుతో పాల్గొని నూతనంగా ఎన్నికైన సర్పంచు లకూ మరియు ఉపసర్పంచులకు గ్రామంలో ప్రతి ఒక్కరికి అందుబా టులో ఉంటూ ,ప్రజలకు సేవలందిస్తూ , కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ వారికి అందేవిధంగా పనిచేయాలని,ప్రజా స్వామ్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా పనిచేయాలని అలాగే గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపే విధంగా పాలకవర్గం ప్రజలతో మమేకమై పనిచేయాలని శిబిరంలో పాల్గొన్నసర్పంచులకు,ఉప సర్పంచులకూ వారి సూచనల ను అందించిన తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి కార్యక్రమంలో

రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య గారు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, పిసిసి సభ్యులు చల్లూరు మధు,సీనియర్ నాయకులు రామ్ నరసింహ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీదేవి, కిష్టయ్య ,వివిధ మండలాల అధ్యక్షులు నూతనసర్పంచులు,ఉపసర్పంచులు మరియు పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు

## 37 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు..

# సంక్షేమ పథకాలు కట్..?

హైదరాబాద్, : తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసేందుకు సిద్ధమైంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అనర్హులను గుర్తించి తొలగించే దిశగా చర్యలు చేపట్టాలని నిర్ణయించింది.ముఖ్యంగా పేదలకు ఉద్దేశించిన పథకాల్లో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కూడా లబ్ధిదారులుగా మారిన విషయం ఉన్నతాధికారుల పరిశీలనలో బయటపడింది. అర్హత లేని వారిని గుర్తించి లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది.ఇదే క్రమంలో మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముందని రేవంత్ సర్కార్ వర్గాల్లో చర్చ జరుగుతోం ది. పేదలకు అందించే పథకాల్లో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కూడా లబ్ధిదారులుగా ఉన్నట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. దీంతో వారిని గుర్తించి లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించేందుకు ప్రభు త్వం నిర్ణయించింది..ప్రభుత్వ ఖజానా నుంచి ప్రతి నెలా జీతాలు తీసుకుంటున్న కొంతమంది ఉద్యోగులు నిరుపే దలకు అందాల్సిన పింఛన్లు, ఇండ్లు, చివరకు ఉపాధి హామీ కూలీ డబ్బులను కూడా పొందుతున్నట్టు అధికారిక లెక్కల్లో తేలింది. దీనికి సంబంధించి ప్రభుత్వం రూపొందించిన నివేదిక ప్రకారం.. దాదాపు 37 వేల మందికి పైగా ఉద్యోగులు వివిధ పథకాల్లో లబ్ధి పొందుతున్నట్టు బయటపడింది. వీరిలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందితో పాటు రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉన్నారు. ఈ జాబితాలో చిరుద్యోగులే కాదు.. ఉన్నత స్థాయి ఉద్యోగులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, వీరి పేర్లు లబ్ధిదారుల జాబితాలోకి ఎలా వచ్చా యనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.ప్రభుత్వం పేదలకోసం అందిస్తున్న పథకాల్లో ఏఏ పథకంలో ఎంతమంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు.. వారిలో ఎంతమంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, ఎంత మంది రెగ్యులర్ ఉద్యోగులు ఉన్నారనే వివరాలను ఉన్నతాధికా రులు ఇప్పటికే సేకరించారు. ఆ డేటా ఆధారంగా ఉన్నతాధికారులు ప్రభుత్వానికి స్పష్టమైన సిఫార్సులు చేశారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్, మినిమమ్ టైమ్ స్కేల్, స్టేట్ స్కల్ కింద జీతాలు తీసుకుంటున్న రెగ్యులర్ ఉద్యోగులకు, టైమ్ స్కేల్ ఉద్యోగులకు.. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను తక్షణమే నిలిపివేయాలని నివేదికలో స్పష్టంగా పేర్కొ న్నారు. వీరు నిబంధనల ప్రకారం అనర్హులని తేల్చిచెప్పారు.పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు(47), ఎస్‌జీటీ అండ్ టీజీటీలు (71), పబ్లిక్ హెల్త్ మేనేజర్లు, లెక్చరర్లు, చివరకు సివిల్ అసిస్టెంట్ సర్జన్లు(5), జ్యుడీషియల్ మెజిస్ట్రేట్లు కూడా జాబితాలో ఉండడం గమనార్హం. వీరి పేర్లు లబ్ధిదారుల జాబితాలోకి ఎలా వచ్చాయనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఉద్యోగులందరి ఆధార్ డేటా తీసుకున్న ప్రభుత్వం.. వాటిని ప్రభుత్వ పథకాలతో సరిపోల్చింది. దీంతో ఈ లెక్కలు బయటపడ్డాయి. ఇంకొన్ని స్కీములలో కూడా ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారని సెక్రటేరియెట్? వర్గాలు చెప్తున్నాయి. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'చేయూత' పథకంలోనే అత్యధికంగా ఉద్యోగులు లబ్ధి పొందుతున్నారు. అధికా రుల నివేదిక ప్రకారం..ఈ ఒక్క పథకంలోనేఏకంగా 15,704 మంది ఉద్యోగుల వివరాలు లబ్ధిదారుల జాబితాతో సరిపోలాయి. వీరిలో అత్యధికంగా 8,273 మంది గౌరవ వేతనం తీసుకుంటున్న చిరుద్యో గులు ఉండగా, 3,202 మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బంది, 2,939 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉన్నారు. విచిత్రమేమిటంటే.. ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయి జీతాలు తీసుకునే స్టేట్ స్కేల్ రెగ్యులర్ ఉద్యోగులు 478 మంది, గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఉద్యోగులు 338 మంది కూడా ఈ పథకం కింద డబ్బులు తీసుకుంటున్నట్టు తేలింది. ఇందులో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, జూనియర్ లెక్చరర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల వంటి అనేక రకాల ఉద్యోగులు ఉన్నారు. గ్రామాల్లో పనులు దొరక్క ఇబ్బంది పడే కూలీల కోసం ఉద్దేశించిన ఉపాధి హామీ పథకంలోనూ11,210 మంది ప్రభుత్వ ఉద్యోగులు లబ్ధి పొందుతున్నట్టు గుర్తించారు. ఇందులో సింహభాగం 7,077 మంది గౌరవ వేతనం తీసుకునే సిబ్బంది ఉన్నారు. అలాగే 2,214 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, 1,124 మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఉపాధి హామీ డబ్బులు పొందుతున్నారు. మొత్తం 9,135 మంది ఉద్యోగులు ఇండ్లు పొందినట్టు లేదా మంజూరు చేయించుకు న్నట్టు డేటాలో తేలింది. వీరిలో 5,177 మంది హానరోరియం సిబ్బంది కాగా, 2,256 మంది కాంట్రాక్ట్, 1,371 మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారు. ఇక 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకం కింద 1,444 మంది ఉద్యోగులు లబ్ధి పొందుతుండగా, వారిలోనూ హానరోరియం (954), కాంట్రాక్ట్(328) సిబ్బందే అధికంగా ఉన్నారు. డేటా ఆధారంగా ఉన్నతాధికారులు ప్రభుత్వానికి స్పష్టమైన సిఫార్సులు చేశారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్, మినిమమ్ టైమ్‌స్కేల్, స్టేట్ స్కేల్ కింద జీతాలు తీసుకుంటున్న రెగ్యులర్ ఉద్యోగులకు, టైమ్ స్కేల్ ఉద్యోగులకు.. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను "తక్షణమే నిలిపివేయాలి" అని నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. వీరు నిబంధనల ప్రకారం అనర్హుల ని తేల్చిచెప్పారు.

# ఇండియాలో కొత్తగా 3 విమానయాన సంస్థలు



న్యూఢిల్లీ,: ఇండిగో సంస్థ చేసిన నిర్వాకం వల్ల దేశంలో ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడింది. దేశంలోని అన్ని విమానాశ్రయాలలో ప్రయాణికులు గంటల తరబడి పడికాపులు కాయాల్సి వచ్చింది. దీంతో భారత్ పరువు పోయింది. ఫలితంగా భారత ప్రభుత్వం తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంది. ప్రతిపక్షాల అయితే కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టాయి. ఒకానొక దశలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆరోపణలు ఎదుర్కోవాల్సి వచ్చిందిఇండిగో సంస్థ ఇచ్చిన షాక్ నుంచి కేంద్ర ప్రభుత్వం త్వరగానే మేల్కొంది. నేపథ్యంలో దేశంలో మరో రెండు విమాన సంస్థలకు పౌర విమానయాన శాఖ అనుమతులు ఇచ్చింది.

ఆల్ హింద్ ఎయిర్, ఫ్లై ఎక్స్ ప్రెస్ సంస్థలకు కేంద్రం అనుమతి ఇచ్చింది. పౌర విమానయాన శాఖ నుంచి ఈ సంస్థలకు నిరభ్యంతర పత్రాలు కూడా మంజూరయ్యాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మరో సంస్థ శంక్ ఎయిర్ అనే సంస్థకు కూడా ఇప్పటికే కేంద్రం నిరంతర పత్రం ఇచ్చింది. వచ్చేయడాల నుంచి ఆ సంస్థ కార్యకలాపాలు మొదలు పెట్టనుంది.ఇటీవల దేశీయ ఇండిగో సంస్థలో సంక్షోభం ఏర్పడింది. దీంతో దేశవ్యాప్తంగా కొద్ది రోజులపాటు విమాన సర్వీసులు నిలిచిపోయాయి. దీంతో అనేకమంది ప్రయాణికులు విమానాశ్రయాలలో చిక్కుకుపోయారు. ఈ వ్యవహారంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పార్లమెంట్లో సుదీర్ఘంగా ప్రసంగించారు. విమానయాన రంగంలో ఏ సంస్థ పూర్తి స్థాయిలో ఆధిపత్యం కొనసాగించడానికి తాను ఆస్కారం ఇవ్వడం లేదని.. ఇంకా చాలా సంస్థలను ఈ రంగంలోకి ఆహ్వానిస్తున్నట్టు ప్రకటించారు. అంతేకాదు కొత్త సంస్థలు కార్యకలాపాలు సాగించడానికి ఇదే అనుకూలమైన సందర్భం అని ఆయన పేర్కొన్నారు. ఇక మన దేశంలోని విమానయాన రంగంలో ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలు 90% వాటా కలిగి ఉన్నాయి. ఇందులో ఇండిగో కే 65% వాటా ఉండడం విశేషం.

కేంద్రం తీసుకొచ్చిన నిబంధనల నేపథ్యంలో ఇండిగో సంస్థ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సర్వీసులను అప్పటికప్పుడు రద్దు చేసింది. కొన్ని సర్వీస్లను దారి మళ్ళించింది. దీంతో దేశవ్యాప్తంగా అనేక విమానాశ్రయాలలో ప్రయాణికులు నరకం చూశారు. సర్వీసులు నిలిచిపోవడంతో ప్రయాణికులు విమానాశ్రయాలకే పరిమితం కావలసి వచ్చింది. ఈ పరిణామం నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్ర నిర్ణయం పట్ల ప్రయాణికులనుంచి సానుకూల స్పందన వ్యక్తం అవుతుంది. ఈ నిర్ణయం ఎప్పుడో తీసుకొని ఉంటే బాగుండేదని ప్రయాణికులు పేర్కొంటున్నారు.

# తమ్మినేనికి చెక్...

శ్రీకాకుళం,: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కట్టు దాటుతోంది. నేతల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు విషయంలో నేతలు చేస్తున్న ప్రకటనలు ప్రకంపనలు రేపుతున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో తాజాగా సీనియర్ నేత ధర్మాన కృష్ణ దాస్ చేసిన ప్రకటన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఇబ్బందుల్లో పెట్టినట్టు ఉంది. సీనియర్ నేతగా ఉన్న ధర్మాన కృష్ణ దాస్.. ఆ జిల్లా పార్టీ అధ్యక్షుడు కూడా. అయితే వచ్చే ఎన్నికల్లో తమ్మినేని పోటీ విషయంలో ఆయన చేసిన ప్రకటన మాత్రం పొలిటికల్ వర్గాల్లో హీట్ రేపుతోంది. వచ్చే ఎన్నికల్లో తమ్మినేని సీతారామును తప్పించి మరొకరిని పోటీ చేయిస్తామన్న ధర్మాన కృష్ణ దాస్ ప్రకటనపై దువ్వాడ శ్రీనివాస్ విభిన్న ప్రకటనలు చేస్తున్నారు. కాళింగ సామాజిక వర్గాన్ని తెరపైకి తెస్తున్నారు.కొద్దిరోజుల కిందట దువ్వాడ శ్రీనివాస్ పై సస్పెన్షన్ వేటు వేసింది హై కమాండ్. వ్యక్తిగత కుటుంబ వివాదాలతో ఆయనపై వేటు వేయాల్సి వచ్చింది. అయితే దీని వెనుక ధర్మాన బ్రదర్స్ కుట్ర ఉంది అన్నది దువ్వాడ చేస్తున్న ఆరోపణ. కింజరాపు కుటుంబంతో కలిపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని సర్వనాశనం చేస్తున్నారని ఆరోపణ చేస్తున్నారు. తన ఓటమి వెనుక ధర్మాన కుటుంబ హస్తం ఉందని కూడా సంచలన ఆరోపణలు చేశారు. ఈ పరిస్థితుల్లో ధర్మాన బ్రదర్స్ పై పెద్ద యుద్ధమే ప్రకటించారు దువ్వాడ. దానికి కాళింగ సామాజిక వర్గం ను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయడం మొదలుపెట్టారు. ఆ సామాజిక వర్గం ద్వారానే తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి రీఎంట్రీ ఇవ్వడానికి ఆయన చేయని ప్రయత్నం అంటూ లేదు.అసెంబ్లీ మాజీ



స్పీకర్ తమ్మినేని సీతారాం ఆమదాలవలస నియోజకవర్గ వైసిపి ఇన్చార్జిగా ఉండేవారు. ఆయనను తప్పించి యువకుడైన చింతాడ రవికుమార్ కు ఆ బాధ్యతలు అప్పగించారు జగన్మోహన్ రెడ్డి. అప్పటినుంచి తమ్మినేని సీతారాం కూడా మనస్థాపంతో ఉంటూ వస్తున్నారు. ఆయన సైతం కాళింగ సామాజిక వర్గానికి చెందిన నేత. ఇటువంటి పరిస్థితుల్లో టెక్కలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ సమావేశానికి జిల్లా అధ్యక్షుడి హోదాలో హాజరయ్యారు కృష్ణదాస్. ఈ క్రమంలో వచ్చే పార్లమెంటరీ ఎన్నికల్లో రామ్మోహన్ నాయుడుకు ధీటుగా సరైన అభ్యర్థిని రంగంలోకి దించుతామని చెప్పుకొచ్చారు. అయితే వచ్చే ఎన్నికల్లో ఎంపీగా తమ్మినేని పోటీ చేస్తారని ప్రచారం నడిచింది. అయితే ఆయనకు పెద్దల సభకు కానీ ఎమ్మెల్సీ పదవి గానీ ఇస్తామని కృష్ణ దాస్ చెప్పడం దువ్వాడ శ్రీనివాస్ ఆయుధంగా మలుచుకున్నారు.

## హోలీ వేడుకల్లో పిల్లల కేరింతలు



గోవిందరావు పేట, మార్చి 03 (ప్రజాదర్బార్): మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో రంగుల పండుగ హోలీ సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉదయం నుంచే గ్రామం అంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. చిన్నారులు నుంచి పెద్దల వరకు అందరూ రంగులు చల్లి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు.గ్రామంలోని ప్రధాన వీధుల్లో యువత, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మహిళలు సంప్రదాయ వంటకాలు తయారు చేసి కుటుంబ సభ్యులతో కలిసి పండుగను ఆనందంగా జరుపుకున్నారు. చిన్నారులు రంగుల గులాలులతో ఆడుతూ పాడుతూ కేరింతలు కొట్టారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ హోలీ పండుగ సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందించే పండుగ అని తెలిపారు. కుల, మత భేదాలు లేకుండా గ్రామస్థులంతా ఒకటిగా కలిసిమెలిసి సంబరాలు జరుపుకోవడం విశేషంగా నిలిచింది.శాంతిభద్రతల పరిరక్షణకు స్థానిక యువకులు, పెద్దలు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా పండుగ ప్రశాంతంగా ముగిసింది.మొత్తం మీద పసర గ్రామంలో జరిగిన హోలీ సంబరాలు గ్రామ ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి. రంగుల సందడితో గ్రామం ఒక రోజు పాటు ఉత్సాహభరితంగా నిర్వహించారు.

## సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్



భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మార్చి 3.హైదరాబాద్ లోని తెలంగాణసచివాలయంలో జిల్లా కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం హాజరయ్యారు. ఈ సమావేశంలో మంత్రులు, ముఖ్యమంత్రి సలహాదారులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## రాయపోల్ మండలంలో ఘనంగా హోలీ సంబురాలు



రాయపోల్, మార్చి 03 (ప్రజా దర్బార్):కాముని పున్నమి పురస్కరించుకొని సోమవారం రాత్రి సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండలంలోని ఆయా గ్రామాల కూడళ్ళ వద్ద కాముని దహనం నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచే హోలీ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు, యవతీ యువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు. మండలంలోని వీరారెడ్డి పల్లి గ్రామంలో గ్రామ యువకులు హోలీ సంబురాలు యువత కేరింతల మధ్య ఘనంగా జరుపుకున్నారు.గ్రామ సర్పంచ్ రొయ్యల సుగుణ శ్రీనివాస్, నాయకులు డిలర్ శ్రీనివాస్.గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో చిన్నారులు.యువకులు.ప్రజలు హోరీ సంబురాలు మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.


## మండల వ్యాప్తంగా ఘనంగా హోలీ వేడుకలు

అన్నపురెడ్డిపల్లి మర్చి 03 (ప్రజాదర్బార్)అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వయస్సు సంబంధం లేకుండా చిన్నపిల్లల నుంచి పండు ముసలి వరకు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒకరి నొకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చిన్న పిల్లలు బాటిళ్లలో రంగులు కలిపి ఒకరికొకరు చల్లుకున్నారు. మరి కొందరు సహజ సిద్ధమైన ప్రకృతి రంగు అయినా గోగు పూలతో తయారు చేసిన రంగులను చల్లుకున్నారు. పలు గ్రామాల్లో కొందరు యువకులు కోడిగుడ్లు, టమాటాలు కొట్టుకొని హోలీ వేడుకలు జరుపుకున్నారు.



# బిజాపూర్ జాతీయ రహదారిలో ఘోర రోడ్డు ప్రమాదం

## టిప్పర్--బ్రెజ్జా ఢీ.. యువకుడికి తీవ్ర గాయాలు..





చేవెళ్ల, మార్చి 03 (ప్రజాదర్బార్): బిజాపూర్ జాతీయ రహదారిలోని చేవెళ్ల మండలం పెట్రోల్ బంక్ సమీపంలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటనలో టీఎస్28టీ ఏ 9994 గల టిప్పర్ లారీ, టీ ఎస్34జి 9671గల బ్రీజ్జా కారు ఢీకొనడంతో పూడూరు మండలం కండ్లపల్లి గ్రామానికి చెందిన పట్టేల్ ప్రవీణ్ తీవ్రంగా గాయపడ్డాడు.స్థానికుల సమాచారం ప్రకారం, ప్రవీణ్ పెళ్లి కార్డులు పంచడానికి వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. ఢీకొనడంతో అతని కాలు విరిగిపోగా, తలకు బలమైన గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన ప్రవీణ్ను వెంటనే చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతనికి వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.




## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు

మునగాల, మార్చి 03 (ప్రజాదర్బార్)ముస్లింల పవిత్ర మాసం రంజాన్ మాసం సందర్భంగా మండల పరిధిలో నరసింహపురం గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ-రమాదేవి ల పెళ్లిరోజు సందర్భంగా ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలు సాయంత్రం ప్రార్థనల సమయంలో గ్రామంలోని మసీదు వద్ద వారికి పండ్లు స్వీట్లు అందించి, అనంతరం సామూహికంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వేమూరి మాట్లాడుతూ, రంజాన్ పవిత్ర మాసం పరస్పర ప్రేమ, ఐక్యత మరియు సహనానికి ప్రతీక అని పేర్కొన్నారు. గ్రామంలో అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి ఉండటం గర్వకారణమని అన్నారు. మత సామరస్యాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు.ఇఫ్తార్ విందులో ఖర్జూరాలు, పండ్లు, హలీమ్, పలావ్ వంటి వంటకాలను అందించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరయ్యారు. అనంతరం ముస్లిం సోదరులు వారికి వివాహ



వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలపరుస్తాయని పలువురు గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. సర్పంచ్ చేపట్టిన ఈ చర్యకు ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు.

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌పై విమర్శలు

# స్థాయి చూసుకుని మాట్లాడాలి

**- నోరు అదుపులో పెట్టుకో లేదంటే తగిన గుణపాఠం చెప్పక తప్పదు -అసత్య ఆరోపణలు మానుకోవాలి- మూసి రివర్ ఫ్రంట్ గాంధీ సరోవర్ అభివృద్ధికి కలిసి రావాలి :బీజేఎంసీ మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్**

రాజేంద్రనగర్ మార్చి 03(ప్రజాదర్బార్)నియోజకవర్గ రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పై వస్తున్న విమర్శలకు బీజేఎంసీ మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్ ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. "ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను విమర్శించే స్థాయి నీది కాదు. రాజకీయ రంగులు మార్చుకుంటూ తిరిగే నువ్వు ప్రజలకు ఏం న్యాయం చేస్తావ్?" అంటూ ఆయన తీవ్రంగా స్పందించారు.మూసి రివర్ ఫ్రంట్ గాంధీ సరోవర్ అభివృద్ధికి మధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్ బఫర్ జోన్ లో ఉందని, ఆ అపార్ట్మెంట్ ను కాలిచేయాలనీ అధికారులు నోటీసులను జారిచేయించడం జరిగింది. అక్కడి నివాసితులకు తగిన నష్టం పరిహారం ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని ఆయన అన్నారు.ఇప్పటికే అపార్ట్మెంట్ వాసులతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమావేశమై చర్చించారని తమకు న్యాయం చేస్తామని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారికి హామీ ఇచ్చారని సాగర్ గౌడ్ గుర్తు చేశారు.మధు పార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్ వాసుల సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరి తీసుకుందని,వారికి సరైన న్యాయం చేయడానికి కట్టుబడి ఉందని సాగర్ గౌడ్ పేర్కొన్నారు. "ప్రజల ఆస్తి,హక్కుల విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గదు. అపార్ట్మెంట్ వాసులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భరోసా ఇచ్చారనీ పేర్కొన్నారు.మూసి రివర్ ఫ్రంట్ అభివృద్ధిపై జరుగుతున్న అసత్య



ప్రచారాలను ఖండిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను రాజకీయ కక్షల కోసం వక్రీకరించడం సరికాదని అన్నారు.మూసి నది తీరం అభివృద్ధి ప్రాంత భవిష్యత్తును మార్చే ప్రాజెక్ట్ అని దీనిపై అపోహలు సృష్టించడం ప్రజలను తప్పుదోవ పట్టించడం తప్ప మరేమీ కాదని స్పష్టం చేశారు.రాజకీయ లాభాల కోసం విమర్శలు చేయడం మానుకుని, అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ కలిసి రావాలని సాగర్ గౌడ్ హితవు పలికారు.వ్యక్తిగత దూషణలకంటే ప్రజా ప్రయోజనాలే ముఖ్యం అన్నారు. అభివృద్ధి కోసం సహకరించండని పిలుపునిచ్చారు.

## భారతీయ జనతా పార్టీ నాగర్ కర్నూల్ కౌన్సిల్ సభ్యులు సింగం శీను పుట్టిన రోజు వేడుకలు. కార్యకర్తలు ఘనంగా



ఆమనగల్ ప్రతినిధి మార్చి 2 ప్రజా దర్బార్:రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలోని ఆకుతోటపల్లి గ్రామ భారతీయ జనతా పార్టీ నాయకులు కౌన్సిల్ సభ్యులు సింగం శీను పుట్టినరోజు వేడుకలు ఆకుతోటపల్లి బిజెపి కార్యకర్తలు బొల్లు శేఖర్ కూర అంజయ్య బాల్రాజ్ మరియు సత్యం విజయ చందర్ శ్రీపతి కొండల్ రెడ్డి తిరుపతి రెడ్డి ముఖ్య కార్యకర్తలు ఆకు తోటపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సింగం శీను పుట్టినరోజు వేడుకలు ఎంతో ఉత్సాహంతో కార్యకర్తలకు స్వీట్స్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు సంగం శీను ఎన్నో ఉన్నత పదవులు పొందాలని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు

## 3 జిల్లాలో 6 అర్బన్ ఫారెస్టులు

హైదరాబాద్, : తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 'నగర్ వన్ యోజన' కింద రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో 6 అర్బన్ ఫారెస్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. వీటి అభివృద్ధికి రూ. 8.26 కోట్లు మంజూరు చేసింది. పట్టణాల్లో పచ్చదనం పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. కాగా, పట్టణాల్లో ఏర్పాటు చేయబోయే ఈ వనాలల్లో స్థానిక వృక్ష జాతులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలంగాణ అటవీ శాఖ అధికారులు తెలిపారు.తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. తెలంగాణలోని మూడు జిల్లాల్లో 6 అర్బన్ ఫారెస్ట్‌లు అభివృద్ధి చేయడానికి ఆమోదం తెలిపింది. ఈ మేరకు 'నగర్ వన్ యోజన' కింద రాష్ట్రానికి రూ. 8.26 కోట్లు మంజూరు చేసింది. అర్బన్ ఫారెస్టుల ఏర్పాటుకు సంబంధించి విడతల వారీగా నిధులు విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. అందులో భాగంగా తొలివిడతలో 70 శాతం నిధులు విడుదల చేసింది. ఈ మేరకు తెలంగాణ అటవీ



శాఖ అధికారులు వివరాలు వెల్లడించారు.పట్టణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం.. నగర్ వన్ యోజన పథకాన్ని 2020 జూన్ 5న ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. పట్టణాల పరిధిలో అర్బన్ ఫారెస్ట్‌ల ఏర్పాటు ద్వారా.. పర్యావరణ సమతుల్యత కాపాడడం, కాలుష్యాన్ని తగ్గించడం ప్రజలకు ఆరోగ్యకర మైన జీవన వాతావరణాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కాగా, మొదటి ఐదేళ్లలో 200 పట్టణాల్లో అర్బన్ ఫారెస్టులను అభివృద్ధి చేయాలని టార్గెట్ పెట్టుకుంది. ఇప్పుడు 1000 నగరాల్లో వీటిని అభివృద్ధి చేయాలని కేంద్రం భావిస్తోంది. అందులో భాగంగా తాజాగా తెలంగాణలో 6 అర్బన్ ఫారెస్టులకు ఆమోదం తెలిపింది.మరోవైపు, పట్టణాల్లో నగర్ వన్ యోజన కింద ఏర్పాటయ్యే అర్బన్ ఫారెస్ట్‌లల్లో.. స్థానిక వృక్ష జాతికి చెందిన మొక్కలకు ప్రాధాన్యం ఇస్తున్నారని అటవీ శాఖ అధికారులు తెలిపారు. ఇవి అర్బన్ ప్రజలకు ప్రకృతిలో గడిపిన అనుభూతిని అందిస్తాయని చెప్పారు. ఈ పట్టణ వనాల్లో వాకింగ్ ట్రాక్‌లు, విశ్రాంతి కేంద్రాలు, పచ్చని మైదానాలు ఏర్పాటు చేయనున్నారు.ఆదిలాబాద్, మంచిర్యాల, మేడ్చల్- మల్కాజ్‌గిర్ జిల్లాలో ఈ 6 అర్బన్ ఫారెస్టులను అభివృద్ధి చేయనున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో మావళా, యాపల్‌గూడ?ఎఎ పట్టణాల్లో అర్బన్ ఫారెస్టులు ఏర్పాటు కానున్నాయి. ఇక మంచిర్యాల జిల్లాలో ఇందారం (క్యాతనపల్లి మండలం), చెన్నూర్‌లలో ఏర్పాటు చేస్తారు. మేడ్చల్ ?మల్కాజ్‌గిరి జిల్లాలో యెల్లంపేట, చెంగిచెర్లలో పట్టణ వనాలు అభివృద్ధి చేయనున్నారు.మరోవైపు, తెలంగాణలో 9 జిల్లాల్లోని మున్సిపాలిటీల పరిధిలో.. 14 అర్బన్ ఫారెస్టులను ఏర్పాటు చేయనున్నట్లు 2025 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రకటిం చింది. ఒక్కో పార్కుకు రూ. 2 కోట్ల చొప్పున.. రూ. 28 కోట్లను కేటాయించింది. తాజాగా మూడు జిల్లాలో ఆరు పట్టణ వనాలకు నిధులు విడుదల చేసింది. మిగతా వికారాబాద్ (4), భూపాలపల్లి (1),కొత్తగూడెం (1), జగిత్యాల (1), పెద్దపల్లి (1) జిల్లాలోని పట్టణ వనాలకు నిధులు మంజూరు చేయాల్సి ఉంది.

# సమగ్ర శాసనం కోసం



రాష్ట్రంలో 1930వ దశాబ్దం ప్రారంభం నుండి పారిశ్రామికాభివృద్ధి క్రమంగా వేగం పుంజుకుంది. పరిశ్రమల సంఖ్యతో పాటే కార్మికుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. అయితే, దీనికి తగ్గట్టుగా కార్మికుల రక్షణకు సమగ్రచట్టాలు లేవు. ఫ్యాక్టరీ యాక్టు వంటి ఒకటి, రెండు చట్టాలు ఉన్నప్పటికీ అవి అమలైన దాఖలాలు రాష్ట్రంలో ఎక్కడా లేవు. వేతనాల నుండి పని ప్రదేశాల్లో భద్రత వరకు ఒక్క అంశం కూడా అమలులోకి రాకపోవడంతో కార్మికుల పరిస్థితి ఘోరంగా మారింది. దీంతో కార్మికులను సంఘటితం చేసి,వారి హక్కుల పరిరక్షణ కోసం సమగ్ర శాసనం రూపొందించాలన్న డిమాండ్ ప్రారంభమైంది. సహజంగానే కమ్యూనిస్టు పార్టీ ఈ కృషిని భుజాన వేసుకుంది. కార్మికుల్లో విస్తృతంగా ప్రచారాన్ని ప్రారంభించింది. కార్మికులకు భద్రత, కనీస సౌకర్యాలు, హక్కులు, ఉద్యోగ భద్రత, పనిగంటలు, కార్మిక సంఘాలు ఏర్పాటుచేసుకునే హక్కు తదితర అంశాలను ఈ శాసనం చేర్చాలంటూ కమ్యూనిస్టులు చేసిన ప్రచారానికి మంచి స్పందన లభించింది. దీంతో 1937లో మద్రాసు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చన కాంగ్రెస్ మంత్రివర్గం కార్మిక సమస్యలపై తన ఆలోచనలను తెలియచేస్తూ ఒక ప్రకటన చేసింది. కార్మిక వివాదాల్లో ఇరు పక్షాల మధ్య రాజీ కుదర్చడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని దీనిలో పేర్కొన్నారు. అదే సమయంలో కార్మికులు తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియచేయాలని, సంప్రదింపులకు అవకాశం ఇవ్వాలని, తక్షణమే ప్రత్యక్ష ఆందోళనలకు దిగకూడదని కూడా సూచించింది. అయితే, ఈ ప్రకటన కార్మికులకు ఎటువంటి ఊరట ఇవ్వలేకపోయింది. యజమానులు కూడా ప్రభుత్వ ప్రకటనను ఖాతరు చేయకుండా కార్మికులను దోపిడి చేసేందుకే ప్రయత్నించారు. అనేక చోట్ల కార్మిక సంఘాలను సైతం గుర్తించలేదు. దీంతో కార్మికుల ఆందోళనలు తీవ్రమయ్యాయి. కాంగ్రెస్ నాయకులు ఎక్కడికెళ్లినా ఈ చట్టం గురించే కార్మికులు ప్రశ్నించేవారు. ఈ పరిస్థితుల్లో కార్మిక శాసనం రూపొందించడానికి మద్రాసు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో అప్పటికే ఉ నికిలో ఉన్న వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు చర్చించుకుని విశాల ప్రాతిపదికన ఒక నివేదికను రూపొందించారు. 1939 మే 12న అప్పటి కార్మిక మంత్రి వివి గిరిని కలుసుకుని ఆ నివేదికను అందచేశారు. ఆ నివేదికలోని అంశాలను శాసనంలో పొందుపర్చాలని కోరారు. ఎనిమిది గంటల పనిదినం, వృద్ధాప్యం, అనారోగ్యం, అనాథ స్థితిలో ఉన్న కార్మికులకు జీవనోపాధి ఏర్పాటు చేయాలని, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు పని షరతులను నిర్ధారించాలని, షాపు, అసిస్టెంట్ సర్వీసు షరతులను న్యాయ సమ్మతంగా అమలు చేయాలన్నవి తక్షణ డిమాండ్లుగా ఈ నివేదికలో పేర్కొన్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Wednesday, March,4, 2026

## గంధంగూడలో రూ.600 కోట్ల విలువైన 6.30 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా

రాజేంద్రనగర్ మార్చి 03(ప్రజాదర్బార్)రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం గంధంగూడ సర్వే నంబరు 86/పి లో ఉన్న 6.30 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు రక్షించారు.ఈ భూమి విలువ సుమారు రూ.600 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు.ప్రభుత్వం ఈ స్థలాన్ని జలమండలికి సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణం కోసం కేటాయించింది. అయితే కొంతకాలంగా ఈ భూమిపై వివిధ పేర్లతో ఆక్రమణలు జరుగుతున్నాయి. కొందరు షెడ్లు ఏర్పాటు చేసి స్థలాన్ని కబ్జా చేసినట్లు అధికారులు గుర్తించారు.జలమండలి నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు మున్సిపల్ రెవెన్యూ అధికారులతో కలిసి హైడ్రా అధికారులు స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఇది ప్రభుత్వ భూమి అని నిర్ధారించిన అనంతరం ఆక్రమణదారులు నిర్మించిన షెడ్లను తొలగించారు. అనంతరం మొత్తం 6.30 ఎకరాల భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది.ఈ భూమి ప్రభుత్వానికి చెందిందని సూచిస్తూ బోర్డులు కూడా ఏర్పాటు చేశారు.



# సర్కార్ దవాఖానాలో 'నరకం'.. కుక్కల పాలైన మృతదేహం!

### - ప్రజాపాలనలో శవానికే రక్షణ లేదు.. జడ్చర్లలో కుక్కలు పీక్కుతిన్న మృతదేహం!- ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట.. మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి నిప్పులు- నలుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు వేసి చేతులు దులుపుకున్న సర్కార్







జడ్చర్ల, మహబూబ్ నగర్ ప్రజా దర్బార్ మార్చ్ 03: రాష్ట్రంలో 'ప్రజాపాలన' అట్టహాసంగా సాగుతోందని చెప్పుకుంటున్న ప్రభుత్వ హయాంలో మనిషి ప్రాణానికే కాదు, కనీసం శవానికి కూడా రక్షణ లేకుండా పోయింది. జడ్చర్ల ప్రభుత్వ దవాఖానలో చోటుచేసుకున్న అమానవీయ ఘటన నాగరిక సమాజాన్ని తలదించుకునేలా చేస్తోంది. మార్చురీలో పోస్టుమార్టం నిమిత్తం ఉంచిన శవాన్ని కుక్కలు పీక్కుతిన్న ఉదంతం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంగళవారం ఆయన ఆసుపత్రిని సందర్శించి, అక్కడి దుస్థితిని చూసి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. "వంద పడకల ఆసుపత్రిలో మార్చురీ గది నిర్మాణం పూర్తయినా, కేవలం ప్రభుత్వ అలసత్వం వల్లే అది ప్రారంభానికి నోచుకోలేదు. ఒకవేళ మార్చురీ అందుబాటులోకి వచ్చి ఉంటే ఈ దారుణం జరిగేది కాదు. కాంగ్రెస్ నేతల పెత్తనం పెరిగి, పాలన అస్తవ్యస్తమైంది" అని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో, స్వయంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఇన్-చార్జిగా ఉన్న జిల్లాలోనే ఈ పరిస్థితి ఉంటే.. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని విమర్శించారు. గతంలో ఆసుపత్రిలో జనరేటర్ లేదని విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు కనీస భద్రత (సెక్యూరిటీ) కల్పించలేక శవాలను కుక్కలకు ఆహారంగా వేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. అధికారుల బలి.. నలుగురిపై సస్పెన్షన్ వేటు ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించి విచారణకు ఆదేశించింది. రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ స్వయంగా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రకళ, ఆర్వో హరీష్, డ్యూటీ డాక్టర్ మునీషా, ఎండిన్స్ రవికృష్ణల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొంటూ వారిని సస్పెండ్ చేశారు. ఆరు నెలల క్రితమే కాంట్రాక్టర్ పోస్టుమార్టం గదిని అప్పగించినా, దానిని వినియోగంలోకి తీసుకురాకపోవడమే ఈ ఘోరానికి కారణమని కమిషనర్ తేల్చి చెప్పారు. నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి కేవలం కింది స్థాయి సిబ్బందిని, అధికారులను బలిపశువులను చేసి ప్రభుత్వం తప్పించుకోవాలని చూడటం సరికాదని లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ ఘటనలో 90 శాతం తప్పు ప్రభుత్వానిదేనని, ఆరోగ్య శాఖ మంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ దవాఖానల్లో మందులు లేవు, సరిపడా వైద్యులు లేరు.. కేవలం ప్రచారానికే పరిమితమైన ఈ పాలనలో సామాన్యుడికి ఒరిగేదేమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు.

## జిల్లాలో ఘనంగా హోలీ వేడుకలు

### --జిల్లా పోలీస్ కార్యాలయంలో స్టెప్స్ వేసిన ఎస్పీ సంకీర్త్





భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మార్చి 3:జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మంగళవారం హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. హోలీ పండుగ సందర్భంగా చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ రోడ్లపైకి వచ్చి రంగులు చల్లుతూఆనందం పంచుకున్నారు. అలాగే ఉగ్యోగులు తమ శాఖలలో హెలీ పండుగను జరుపుకున్నారు. భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ పండుగ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది, పాత్రికేయ మిత్రులు ఉత్సాహంగా పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు. జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో కలిసి రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. స్నేహభావం, ఐక్యతకు ప్రతీకగా నిలిచే హోలీ పండుగను సురక్షితంగా, పరస్పం జరుపుకోవాలని సూచించారు. జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో సౌభ్రాతృత్వం, ఆనందం, ఐక్యత మరింత పెరగాలని ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాల ని, రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

## రాజ్యసభ స్థానాలను వికలాంగులకు కేటాయించాలి

### భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ డిమాండ్



మునగాల మార్చి 03(ప్రజా దర్బార్) తెలంగాణ రాష్ట్రంలో ఖాళీ అయినా రెండు రాజ్యసభ స్థానాలను వికలాంగులకే కేటాయించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడెం లో నిర్వహించిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఖాళీ అయిన రెండు రాజ్యసభ స్థానాలను, సమాజంలో అత్యంత వెనుకబడిన రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగుల సామాజిక వర్గానికి అవకాశం కల్పించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు గడుస్తున్నా, నేటికీ వికలాంగుల సమాజం దుర్భర జీవితాలు గడపటానికి కారణం వికలాంగులకు చట్టసభల్లో రాజకీయ అవకాశాలు లేకపోవటమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా సకలాంగుల రాజకీయ నాయకులు వికలాంగుల సమాజాన్ని కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకే వాడుకుంటూ చట్టసభల్లో వికలాంగుల సమస్యలు వినిపించని కారణంగానే నేటికీ దేశంలో వికలాంగుల సమాజం తమ సమస్యల పరిష్కారానికై పోరాటాలు చేస్తూ ఉండవలసిన దారుణ పరిస్థితి వచ్చిందని అని అన్నారు. వికలాంగుల సమస్యలను చట్టసభల్లో వినిపించాలంటే వికలాంగుల సామాజిక వర్గానికి చెందిన వారే చట్టసభల్లో ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలు ఆస్తులు, అంతస్తులు ఉన్నవారికే రాజ్యసభ సీట్లు ఇస్తుండటం వల్ల సామాన్య వికలాంగులు అభివృద్ధికి దూరమవుతున్నారని అన్నారు.అందుకే తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న రెండు స్థానాల్లో వికలాంగుల హక్కుల కోసం పోరాడే వ్యక్తులకు అవకాశం ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగుల పట్ల తన చిత్తశుద్ధిని చాటుకునేలా ఈ చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవాలని గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, గుగులోతు సైదులు, విద్యార్థి సంఘం నాయకుడు నూక హరికృష్ణ, స్పెషల్ బీఈడీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర నాయకులు వాంకుడోత్ లాల్ సింగ్, మునగాల మండల అధ్యక్షుడు గోపిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పరిధిలో నీటి సమస్యలపై ముందస్తు చర్యలు...

చేవెళ్ల,మార్చి 03 (ప్రజాదర్బార్): మున్సిపల్ పరిధిలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి తెలిపారు.చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో నీటి సమస్య నెలకొన్నదని స్థానికులు ఫిర్యాదు చేయడంతో మంగళవారం అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. 18వ వార్డు కౌన్సిలర్ మంగలి కల్యాణి యాదగిరి ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ బండారు శైలజా ఆగిరెడ్డి కలిసి అంగడి బజారు కాలనీలో బోరు ఫ్లెషింగ్ నిర్వహించారు.వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో మున్సిపల్ పరిధిలో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని చైర్‌పర్సన్ పేర్కొన్నారు.అవసరమున్న ప్రాంతాల్లో కొత్త బోర్లు వేయడంతో పాటు పాత బోర్లకు ఫ్లెషింగ్ నిర్వహించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో



చేవెళ్ల సొసైటీ మాజీ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, గుడిమల్కాపూర్ మాజీ డైరెక్టర్ మంగలి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.స్థానిక ప్రజలు మున్సిపల్ అధికారుల తక్షణ స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు.

## వన్య ప్రాణులను కాపాడుకోవడం మన బాధ్యత

### - ఉప్పల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శరత్ చంద్ర రెడ్డి
### - శాంతివనం పార్కులో ఘనంగా ప్రపంచ వన్యప్రాణాల దినోత్సవం

మేడిపల్లి,మార్చి03(ప్రజాదర్బార్) : వన్య ప్రాణులను కాపాడడం మనందరి బాధ్యతని ఉప్పల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శరత్ చంద్ర రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని శాంతివనం పార్కులో ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా వేసవిలో అడవుల్లో అగ్ని ప్రమాదాలపై పలువురికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శరత్ చంద్రారెడ్డి,యానిమల్ వారియర్ కన్జర్వేషన్ సొసైటీ సభ్యులుసాయి దత్త,మధులు పాల్గొని వన్యప్రాణుల ప్రాముఖ్యత మరియు పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. వన్యప్రాణుల కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. అదే విధంగా వేసవి కాలం రానున్నడంతో అడవుల్లో పార్కు ల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తుంటాయి. దీనిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యానిమల్ వారియర్ కన్జర్వేషన్ సొసైటీ ఎన్జీఓ సభ్యులు సాయి దత్త,ఎన్ మధులు పాల్గొని యానిమల్స్ మానవులకు మధ్య సత్సంబంధాన్ని తెలియజేశారు. మూగజీవులకు ప్రతి ఒక్కరు అండగా ఉండాలని వాటికి కావాల్సిన




సదుపాయాలు కల్పించాలని కోరారు.వేసవిలో మనవంతు సాయంగా పక్షులకు మిద్దెపైన నీటి తొట్టెలు,ఆహారం అందించాలని, అలానే కాలనీలలో పశువులకు, ఇతరాత్ర జీవులక నీటి తొట్టెలు ఏర్పాటు చేస్తే నీటి దాహర్తిని తీర్చవచ్చని వన్యప్రాణులను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో ఫారెస్ట్ సిబ్బంది,ఎన్జీవోస్,శాంతి వనం పార్క్ వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వేములకొండ గ్రామంలో విషాద ఛాయాలు





యాదాద్రి(మార్చి 03)వలిగొండ ప్రజాదర్బార్ న్యూస్: మండలంలోని వేములకొండ గ్రామానికి చెందిన ఎరుపుల పద్మ యాదయ్య కూతురు ఐశ్వర్యను బీబీనగర్ మండలంలోని గొల్లగూడెంలో తల్లి కూతురు,కుమారుడు మృతి చెందడంతో గ్రామంలో విశాద ఛాయాలు అలుముకున్నాయి.వేములకొండ గ్రామానికి చెందిన ఎరుపుల యాదయ్య తన కుమార్తే ఐశ్వర్య ను బీబీనగర్ కు చెందిన మేకల మహేష్ తో మార్చి 2020 సంవత్సరంలో పసుపు కుంకుమాల కింద కట్నంగా బంగారు ఆభరణాలతో 31 లక్షల విలువ ఇచ్చి ఘనంగా వివాహం జరిపించారు.అప్పటి నుండి కొంత కాలం వరకు వారి జీవనం సజావుగా సాగింది.వారికి ఒక కూతురు జన్మించింది.అటు తర్వాత కొంతకాలంగా కుటుంబంలో చిన్న చిన్న తాగాదాలు ప్రారంభమై తీవ్ర స్థాయికి చేరుకున్నాయి.అప్పటికి గర్భవతి అయింది.వారి కుటుంబంలో భర్తతో తాగాదాలతో వేములకొండ తల్లిగారి ఇంటికి చేరింది.ఆమెకు 10 నెలల క్రితం ఒక అబ్బాయి (పండు) పుట్టాడు.అప్పటి నుండి ఐశ్వర్య వేములకొండ తల్లి గారి ఇంటివద్దనే ఉన్నారు.అబ్బాయిని తండ్రి ఇప్పటివరకు చూడనే లేదు.ఐశ్వర్య తల్లిగారి ఇంట్లో శుభ కార్యం ఉందని భర్తను వేములకొండకు రావాలని కోరడంతో అతను మొదలు నువ్వు ఇక్కడికి వచ్చిన తర్వాత ఇద్దరం కలిసి వెల్దామని తెలుపడంతో సోమవారం సాయంత్రం వేములకొండ నుండి అమ్మాయి పెద్ద నాన్న వెంకటేష్ తీసుకొని వచ్చి గొల్లగూడెంలో తొలించి వెల్లారు.ఉదయం వరకు ఈ దుర్ఘటన జరిగిపోయింది.

## మరిపెడ లో ఘనంగా హోలీ వేడుక

మరిపెడ ప్రజా దర్బార్ మార్చి 03 :-మరిపెడ మండలంలోని పలు తండాలో ప్రజలు కుటుంబ సమేతంగా ఘనంగా హోలీ పండుగను జరుపుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ హోలీ పండుగ విశిష్టతను వారు తెలియజేశారు. వందలాదిబంది కుటుంబ సభ్యులు మహిళలతో సహా, చిన్నపిల్లలతో రంగులు వేసుకుంటూ తమదైన శైలిలో శుభాకాంక్షలు తెలుపుకుంటూ పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా, తదుపరి ఆనందము ఐక్యతను స్వాగతించడానికి ఈ హోలీ పండుగను జరుపుకుంటారని వారు. ఈ పండుగ ప్రహ్లాదుడు హోలిక కథతో ముడిపడి ఉందని తెలిపారు.చాలా భారతీయ పండుగల మాదిరిగానే హోలీ కి కూడా ప్రకృతిలో లోతైన సంబంధాలు ఉన్నాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు అయూబ్ పాషా,పదో వార్డ్ కౌన్సిలర్ బేబీ శ్రీ రవి,



11వ వార్డ్ కౌన్సిలర్ సత్యవతి యుగంధర్, 13వ వార్డ్ కౌన్సిలర్ మైపాల్ రెడ్డి,ఐదో వార్డ్ కౌన్సిలర్ బోడ భాస్కర్, మాజీ వార్డ్ కౌన్సిలర్ పరశురాం, పదో వార్డ్ మాజీ కౌన్సిలర్ హథిరాం నాయక్,సైదుల్, కాలనీవాసులు, యువత, మహిళలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేరేడుచర్లలో హోలీ సంబరాలు

ప్రజా దర్బార్. నేరేడుచర్ల : నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొనతం వెంకట్ రెడ్డి హోలీ వేడుకలు తన స్నేహితులు, ప్రముఖులు రాజకీయ నాయకులు ,యువకులు, కలిసి హోలీ వేడుకలు నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ రంగు పూల వానలా.. హోలీ మీ జీవితంలో సంతోషాన్ని వెల్లివిరియజేయాలి!""హోలీ రంగుల వలె, మీ జీవితం కూడా సంతోషంగా, రంగుమయం కావాలని !""కొత్త ఆశలతో మీ జీవితాన్ని ప్రారంభించండి. ఆనందంతో, సంతోషంతో మీ జీవితం నిండిపోవాలని ""ద్వేషాలను వీడి స్నేహ హస్తాన్ని అందించే ఈ పర్వదినం మన జీవితంలో మరిచిపోలేని ఒక జ్ఞాపకం కావాలి." మనస్ఫూర్తిగా కోరుకుంటూ నేరేడుచర్ల మండల మరియు మున్సిపాలిటీ ప్రజానీకానికి హోలీ శుభాకాంక్షలు

# ఊరువాడ హోలీ సంబరాలు



బూర్గంపహాడ్ ప్రజాదర్బార్ మార్చి03:హోలీ సందర్భంగా మంగళవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఊరువాడ హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ మేడ ప్రసాద్, అదనపు ఎస్ఐ నాగబిక్షం, ట్రైనీ ఎస్ ఐ సింగ్ పోలీస్ కానిస్టేబుల్ మహిళా సిబ్బంది తదితరులు హోలీ వేడుకలు కుటుంబ సభ్యులతో రంగులు చల్లుకుంటూ ఆనందంగా జరుపుకున్నారు.గ్రామాల్లో యువత చిన్న పిల్లలు రంగులు చల్లుకుంటూ కేరింతలతో ఆనందంగా హోలీ జరుపుకున్నారు. సారపాక ప్రధాన కూడలిలో యువత పెద్ద ఎత్తున పాల్గొని హోలీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. గ్రామాల్లో, పలువురు మహిళలు నృత్యాలు చేస్తూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాల నడుమ హోలీ సంబరాల్లో పాల్గొన్నారు.


# దౌల్తాబాద్ లో ఘనంగా హోలీ సంబరాలు



దౌల్తాబాద్ మార్చి 3 (ప్రజాదర్బార్ )దౌల్తాబాద్ మండల కేంద్రంలో హోలీ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే యువత, చిన్నారులు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో మునిగిపోయారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో గులాల్ చల్లి, డీజే సంగీతానికి నృత్యాలు చేస్తూ సందడి చేశారు. అనంతరం పరస్పరం రంగులు రాసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను మరింత ఉత్సాహభరితంగా మార్చారు.శాంతి భద్రతల దృష్ట్యా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు.హోలీ పాటలకు యువత వేసిన నృత్యాలు పండగ ఉత్సవాన్ని రెట్టింపు చేశాయి. ప్రతి వాడలోను రంగుల సందడి మిన్నంటడంతో పట్టణమంతా పండుగ శోభ సంతరించుకుంది. ప్రజలు సౌభ్రాతృత్వ వాతావరణంలో పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో చిన్నారులు, యువకులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

# అవురుపల్లి గ్రామ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

మాడ్గుల మార్చి 3( ప్రజాదర్బార్) మాడుగుల మండలంలోని అవుంపల్లి గ్రామంలో 24 గంటల విద్యుత్ సరఫరా మెరుగుపరచాలని, పలు కాలనీలలో సీసీ రోడ్లను మంజూరు చేయాలని, మంచినీటి సరఫరా కోసం యుజిసి పైప్ లైన్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బాలమోని. బాలమోని వెంకటయ్య, రఘుకిశోర్ రెడ్డి, నాగిళ్ళ శ్రీరాములు అలువాలా వెంకటయ్య, గౌని,యాదయ్య, 2వ వార్డ్ మెంబర్ నర్సిమ్మ, ఇట్టికాల రాజేందర్ రెడ్డి తదితరులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నిరంతర విద్యుత్ సరఫరాకు గ్రామ సమస్యల పరిష్కారానికి తోడ్పాటిస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.



## హాలియాలో హోలీ సంబురాలలో

# చైర్మన్ చింతల, వైస్ చైర్మన్ గౌని

హాలియా (ప్రతినిధి) మార్చి 03(ప్రజాదర్బార్):-నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ హోలీ సంబురాలలో పాల్గొని పట్టణ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజారమేష్ యాదవ్,కౌన్సిలర్లు,హాలియా సీఐ సతీష్ రెడ్డి,హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ లు పట్టణ ప్రజలతో మున్సిపల్ సిబ్బందితో కలిసి హోలీ సంబరాలు జరుపుకున్నారు.ఈ సంబరాలలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, మూడో వార్డు కౌన్సిలర్ కుందూరు వెంకట్ రెడ్డి కౌన్సిలర్లు చేరుపల్లి ముత్యాలు,కౌన్సిలర్ల సలహాదారులు నకిరేకంటి సైదులు, చిట్టిపోలు కరుణసాగర్,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాంపాటి శ్రీనివాస్,వసంత్ కుమార్, వెంకన్న,ఉదయ్, మహేష్, పోలె మధు,కొండల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రయాణికులకు మెరుగైన

# సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం

## ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ సరిరామ్



సత్తుపల్లి మార్చి 03 ప్రజాదర్బార్ న్యూస్ :ఖమ్మం రీజియన్ పరిధిలోని ఆర్టీసీలో ప్రయాణించే ప్రయాణికులు అందరి కి మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ. సరిరామ్ అన్నారు. మంగళవారం సత్తుపల్లి డిపోను సందర్శించి డిపో అభివృద్ధికై ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల భద్రత తో పాటు వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడం తమ ముందున్న కర్తవ్యం అని ఆయన పేర్కొన్నారు. ముందుగా సత్తుపల్లి బస్టాండ్ పరిశీలించారు. డిపో అత్యధిక ఆదాయం సాధించేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను ఉద్యోగులకు వివరించారు. పలువురు కండక్టర్ల తో ఆయన మాట్లాడుతూ వారు విధులు నిర్వహించే రూట్లలో వస్తున్న ఆదాయంపై ఆయన చర్చించారు. అదేవిధంగా గ్యారేజీలని బస్సులను పరిశీలించారు. నేషనల్ సేఫ్టీ వీక్ సందర్భంగా గ్యారేజీ లోని ఉద్యోగులతో సమావేశమై ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన వివరించారు. డిపో అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సందర్భంగా ఉద్యోగులను కోరారు. అనంతరం హెయిర్ బస్ ఓనర్ ల తో సమావేశం ఏర్పాటు చేసి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించుటలో తమ వంతు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రీజియన్ పరిధిలో అదనపు బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, ఖమ్మం రీజనల్ ఆఫీస్ సిఐ శ్రీనివాస్, ఎం ఎఫ్ చక్రవర్తి, డిపో ఏడీసీలు ఉద్యోగులు పాల్గొన్నారు

# అయ్యా సీఎం రేవంత్ రెడ్డి గారు!? హ్యాపీ హోలీ....మాకెందుకీ రక్త కేళి ....!!

**- ఓట్లేసిన పాపనికి రక్తం కళ్ళ చూస్తారా ..? -- ప్రాణాలు పోతే గాని రోడ్డు పూర్తి చేయరా?-- గుండ్లపల్లి - పొత్తూరు డబుల్ రోడ్డు నిర్మాణం లో నిర్లక్ష్యం వీడండి. నడి రోడ్డు పై నిరసన తెలిపిన బిజెపి మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి.**


ప్రజాదర్బార్, కరీంనగర్,గన్నేరువరం: హ్యాపీ హోలీ అంటూ రంగుల పండుగ సంబరాలు చేసుకుంటుంటే, గన్నేరువరం మండలంలో డబుల్ రోడ్డు పై రక్త హోలీ జరుగుతుందని, అస్తవ్యస్తంగా , అసంపూర్తి పనులతో జాప్యం అవుతున్న గుండ్లపల్లి - పోత్తూరు రోడ్డు నిర్మాణ పనులు తక్షణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ బిజెపి మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మోఖంపై రంగులు చల్లుకొని నడిరోడ్డులో కూర్చుని నిరసన వ్యక్తం చేస్తూ మాట్లాడారు. గుండ్లపల్లి -- పొత్తూరు రహదారి డబల్ రోడ్డు నిర్మాణం పట్ల కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఎండగట్టారు. గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు ఉన్న ఈ డబుల్ రోడ్డు కోసం దశాబ్దాలుగా ప్రజలు వేచి చూస్తున్నారని తెలిపారు. ప్రతి ఎన్నికల సమయంలో హామీలు... ప్రతి ప్రభుత్వంలో శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకుంటే, ఇక్కడి ప్రజలకు మాత్రం గాయాలు, ప్రమాదాలే మిగిలాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం 71 కోట్ల రూపాయల జి.ఓ. తీసుకొచ్చి శంకుస్థాపన చేసి ప్రచారంతో సరిపెట్టుకుందని విమర్శించారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే "100 రోజుల్లో రోడ్డు నిర్మిస్తా" అని హామీ ఇచ్చి, ఉన్న రహదారినే చెడగొట్టి కంకర పోసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. నిత్యం ఆ కంకర రాళ్లు ఎగిరిపడి చిన్నారులు, వృద్ధులు గాయపడుతున్నారని. తన మొఖంపై ఉన్న హోలీ రంగులా ప్రజల ముఖాలపై రక్తపు మచ్చలు



పడుతున్నాయన్నారు.. ఓట్లేసిన పాపానికి ప్రజలు రక్తం కళ్లతో చూడాలా?" అంటూ సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. వర్షాకాలం వస్తే మండలం మొత్తం జలదిగ్బంధనానికి గురవుతుందని, అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి తలెత్తుతుందని హెచ్చరించారు. ఈ రహదారి కేవలం అసౌకర్యం కాదు-- ఇది ప్రాణహాని అని, ప్రతి రోజు ప్రమాదాల అంచున ప్రజలు జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజల ప్రాణాలు కూడా విలువైనవేనన్నారు., ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే స్పందించి గుండ్లపల్లి పొత్తూరు డబల్ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# అప్పారెడ్డిపల్లి లో ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవం.... సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే

మాడ్గుల మార్చి 3 (ప్రజాదర్బార్) మాడుగుల మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో గుట్టపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా జరగగా మంగళవారం నాడు స్వామి వారి రథోత్సవం వివిధ గ్రామాల నుంచి పాల్గొన్న భక్తుల నరసింహ స్వామి నామ స్మరణలతో ఘనంగా జరిగింది. సోమవారం నాడు దేవాలయం వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఇతర పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయం అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సోమవారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పాల్గొని నరసింహ స్వామిని దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో సర్పంచ్ కాస సత్యనారాయణ, ఉప సర్పంచ్ ఉడతల రజిత యాదయ్య గౌడ్, శ్రీ సుదర్శన కృష్ణ ఫౌండేషన్ చైర్మన్ దేవాలయ కమిటీ చైర్మన్ గౌరవరం వెంకటరెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు గౌరవరం విష్ణువర్ధన్ రెడ్డి, పల్లేటి పద్మ యాదయ్య, పల్లేటి జంగమ్మ యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ తోట చంద్రయ్య యాదవ్ తో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా పార్వతీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం



వేములపల్లి మార్చి 3 (ప్రజా దర్బార్):-వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో గల శ్రీ శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో పార్వతి పరమేశ్వరుల కళ్యాణాన్ని మంగళవారం వేద పండితులు సూర్యనారాయణ శర్మ, సతీష్ శర్మ, బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని సుమారు 300 మంది దంపతులు స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేములపల్లి ఎస్సై డి వెంకటేశ్వర్లు జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్, సర్పంచులు, సందీప్, ఎలికట్టి భరత్, ఈవో మృత్యుంజయ శాస్త్రి, ధర్మకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కొత్తపల్లి జోన్ అధ్యక్షులు ముత్తునూరి హరీష్ కి మేయర్ పరామర్శ



ప్రజాదర్బార్, కరీంనగర్ :కొత్తపల్లి జోన్ అధ్యక్షులు ముత్తునూరి హరీష్ ప్రమాదవశాత్తు కాలుకు గాయం కావడంతో కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ మంగళవారం రోజున హరీష్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా మేయర్ ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొని ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్థానికనాయకులు, కార్యకర్తలకు మేయర్ కోలగని శ్రీనివాస్ ఈ సందర్భంగా హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు కేంచ శేఖర్, జిల్లా నాయకులు ఎర్రోళ్ల ప్రదీప్, ప్రధాన కార్యదర్శి కొప్పుల హరిప్రసాద్, గొప్పు మునీదర్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# వీధి కుక్కల సంరక్షణకు 'మార్స్ ఇంపాక్ట్ ఫండ్' ప్రారంభం

హైదరాబాద్, మార్చి 03 (ప్రజా దర్బార్) : పెంపుడు జంతువుల స్నాకింగ్, పెట్కేర్, ఆహార, పోషణ రంగాల్లో అంతర్జాతీయంగా పేరొందిన మార్స్ ఇన్ కార్పొరేటెడ్ సంస్థ, తమ కార్యకలాపాలు కొనసాగే సమాజాల్లో దీర్ఘకాలిక, అర్థవంతమైన ప్రభావాన్ని కలిగించేందుకు స్థాపించిన తమ సంస్థ దాతృత్వ విభాగం 'మార్స్ ఇంపాక్ట్ ఫండ్' ద్వారా 7 లక్షల 26 వేల అమెరికన్ డాలర్ల గ్లోబల్ గ్రాంట్ ను ప్రకటించినట్లు మార్స్ పెట్ న్యూట్రిషన్ ఇండియా ఎండీ మనీష్ స్యాగ్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హ్యూమేన్ వరల్డ్ ఫర్ యానిమల్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అలోక్ పర్ణా సేనుప్తా తోకలసి ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం అమలులో భారత దేశాన్ని కీలకమైన మార్కెట్ గా గుర్తించారని తెలిపారు. వీధి కుక్కల సంతతి నిర్వహణకు సమగ్ర, శాస్త్రాధారిత దృక్పథంతో పాటు వెటర్నరీ సేవల విస్తరణ, దీర్ఘకాలిక మున్సిపల్, వృత్తిపరమైన సామర్థ్యవృద్ధికి 'హ్యూమేన్ వరల్డ్ ఫర్ యానిమల్స్' భాగస్వామ్యం వహిస్తుందని తెలిపారు.

# కలకోటలో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించిన చిన్నారులు

(ప్రజాదర్బార్ మార్చి03) కలకోట గ్రామంలో హోలీ పండుగను చిన్నారులు ఎంతో ఉత్సాహంగా, ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. రంగుల పండుగ సందర్భంగా పిల్లలు ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ స్నేహభావాన్ని వ్యక్తం చేశారు.చిన్నారులు "హ్యాపీ హోలీ" అంటూ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. సహజ రంగులతో ఆడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిచ్చారు. వేడుకల్లో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొని పిల్లలను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హోలీ పండుగ ఐక్యత, స్నేహం మరియు ఆనందానికి ప్రతీక అని తెలిపారు. పండుగలను శాంతియుతంగా, సురక్షితంగా జరుపుకోవాలని సూచించారు. మొత్తంగా కలకోట గ్రామంలో హోలీ వేడుకలు పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చాయి.



# శివన్నగూడలో వైభవంగా శ్రీ నీలకంఠ రామస్వామి బ్రహ్మోత్సవాలు

## రథోత్సవంలో భక్తుల జైజయధ్వానాలు -- గ్రామం అంతా ఆధ్యాత్మిక సందడి

**- ముఖ్య అతిథిగా హాజరైన దేవాదాయ శాఖ జిల్లా ఈఓ జయరామయ్య-సర్పంచ్ రాపోలు యాదగిరి సమక్షంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం-గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన బ్రహ్మోత్సవ వేడుకలు**





మర్రిగూడ 03 మార్చి ప్రజాదర్బార్ :మర్రిగూడ మండలం చర్లగూడెం (శివన్నగూడెం)లోని శ్రీ నీలకంఠ రామస్వామి దేవస్థానం లో బ్రహ్మోత్సవాలు మంగళవారం భక్తి శ్రద్ధలతో అట్టహాసంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా, గ్రామం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది.ఆలయ కమిటీ చైర్మన్ సిరి ప్రగడ ఆనందరావు ఆధ్వర్యంలో స్వామివారి రథోత్సవాన్ని పురోహితుల వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు.సాంప్రదాయ బజాలు, భక్తుల జైజయధ్వానాల మధ్య రథం విహరించగా, మహిళలు కొబ్బరికాయలు కొట్టి హారతులు సమర్పించారు. చిన్నారులు, యువతులు, వృద్ధులు భక్తి పరవశంతో రథోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవాదాయ శాఖ జిల్లా ఎగ్జిక్యూటివ్ అధికారి జయరామయ్య ముఖ్య అతిథిగా హాజరై ఉత్సవాలను తిలకించారు. స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం దేవాలయ అభివృద్ధి, భవిష్యత్ నిర్మాణ పనులు, సౌకర్యాల మెరుగుదలపై ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు.దేవాలయాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తామని తెలిపారు.శివన్నగూడ గ్రామ సర్పంచ్ రాపోలు యాదగిరి సమక్షంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.వందలాది మంది భక్తులకు అన్నప్రసాదం



వడ్డించి సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామ ఐక్యతను పెంపొందిస్తాయని, ఇలాంటి ఉత్సవాలకు గ్రామస్తులందరూ ఐక్యంగా సహకరించడం ఆనందకరమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సిరి ప్రగడ వినోదరావు, రవీందర్రావు, రాజేందర్‌రావు, మహేందర్‌రావు, రాహుల్, శ్రీధర్‌రావు, సుధీర్‌రావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై బ్రహ్మోత్సవాలను విజయవంతం చేశారు.భక్తి, ఐక్యత, సేవా స్ఫూర్తి కలిసిన ఈ బ్రహ్మోత్సవాలు గ్రామ ప్రజలకు చిరస్మరణీయంగా నిలిచాయి.

# వరి సాగు కోసం 'శౌర్య' శ్రేణిని పరిచయం చేసిన ఎస్కార్ట్స్




హైదరాబాద్, మార్చి 03 (ప్రజా దర్బార్) : వ్యవసాయ యంత్రాలు, నిర్మాణ పరికరాల తయారీలో అగ్రగామి సంస్థ అయిన ఎస్కార్ట్స్ కుబోటా లిమిటెడ్ పవర్ ట్రాక్ శౌర్య పేరుతో కొత్త 'సౌత్ స్పెషల్' వరి ట్రాక్టర్ సిరీస్‌ను విడుదల చేసినట్లు ఎస్కార్ట్స్ కుబోటా చైర్మన్, ఎండీ నిఖిల్ నందా మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ సిరీస్‌లో 39 హెచ్‌పి నుండి 52 హెచ్‌పీ విభాగాలలో ఐదు వేర్వేరు రకాలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. భారత దేశంలో ఎస్కార్ట్స్ కుబోటా సంస్థ కుబోటా, ఫామ్‌ట్రాక్, పవర్‌ట్రాక్ అనే మూడు బ్రాండ్ల పేరుతో ట్రాక్టర్లను విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఎస్కార్ట్స్ కుబోటా చైర్మన్, ఎండీ నిఖిల్ నందా, డెప్యూటీ ఎండీ అకిరా కాటూ, హోల్ టైమ్ డైరెక్టర్, సీఎఫ్ఓ భరత్ మదన్, ట్రాక్టర్ బిజినెస్ డివిజన్ చీఫ్ ఆఫీసర్ నీరజ్ మెహ్రాలు మాట్లాడుతూ ఇది తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలోని వరి సాగు ప్రాంతాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొట్ట మొదటి వరి, మాగాణి ప్రత్యేక సిరీస్ అన్నారు. పవర్ ట్రాక్ బ్రాండ్ ద్వారా ఈ రకమైన ప్రత్యేక శ్రేణిని పరిచయం చేయడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. దీని ద్వారా కీలకమైన వ్యవసాయ యాంత్రీకరణ విభాగంలో కంపెనీ తన ఉనికిని మరింత బలోపేతం చేస్తుందని అన్నారు.

# మధిర మండల విద్యాశాఖ అధికారి ఎర్రందాసు ప్రభాకర్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన బోనకల్ మండల ఎంఈఓ దామాల పుల్లయ్య

మధిర మార్చ్ 3 ప్రజా దర్బార్ ప్రతినిధి:మధిర మండల విద్యాశాఖ అధికారి ఎర్రందాసు ప్రభాకర్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఎంఈఓ దామాల పుల్లయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.దామాల పుల్లయ్య మాట్లాడుతూ, ప్రభాకర్ గారు విద్యా రంగంలో ఎన్నో సంవత్సరాలు నిబద్ధతతో సేవలందించి మధిర మండల విద్యా అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాశాఖ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసిన విధానం ఆదర్శనీయమని తెలిపారు.విద్యా ప్రమాణాల పెంపు, పాఠశాలల అభివృద్ధి, పరిపాలనా పారదర్శకతలో ప్రభాకర్ పాత్ర చిరస్మరణీయమని అన్నారు. ఆయన భవిష్యత్ జీవితంలో ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ



కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రభాకర్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# నర్సంపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి...



మాడ్గుల మార్చి 3 (ప్రజాదర్బార్) మాడుగుల మండలం నర్సంపల్లి గ్రామపంచాయతీలో ముఖ్యమైన ప్రధాన సమస్యల గురించి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని నర్సంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గ్రామస్తులు కలిసి పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. నర్సంపల్లి గ్రామ పంచాయతీ నుండి గిరి కొత్తపల్లి మీదుగా ఇర్విన్ బ్యాంకుకు వెళ్లాలంటే గిరి కొత్తపల్లి వెళ్లే దారిలో పెద్దవాగు సుమారుగా 400 మీటర్ల దూరం దాటడానికి చుట్టుపక్కల గ్రామాల రైతులు చాలా అవస్థలు పడుతున్నందున కొత్తపల్లి వాగులో బ్రిడ్జి నిర్మించాలని, ఆర్కపల్లి నుండి అందుగుల వెళ్లే ప్రధాన రహదారిలో బీటీ రోడ్డు చాల దెబ్బ తినడం వల్ల వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందికరంగా మారడంతో అట్టి బీటీ రోడ్డు మార్గాన్ని మరమ్మత్తు చేసే విధంగా చొరవ చూపాలని, నర్సంపల్లి గ్రామపంచాయతీలో గత ప్రభుత్వ హయాంలో ఎస్ డి ఎఫ్ నిధుల ద్వారా నూతనంగా మంజూరు అయిన బీటీ రోడ్డు నిర్మాణం పనులు నత్తనడకగా నడుస్తున్నాయని అట్టి రోడ్డు మార్గాన్ని త్వరితగతంగా పూర్తయ్యేవిధంగా కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి ఇట్టి పనులను త్వరలో పూర్తి అయ్యే విధంగా తన వంతుగా కృషి చేస్తానని, అలాగే నర్సంపల్లి గ్రామపంచాయతీకి గతంలో మాజీ సర్పంచ్ హనుమాన్ రాథోడ్ కోరిక మేరకు నాలుగు హైమాస్ట్ లైట్లతో పాటు అదనంగా ఇంకో రెండు హైమాస్ట్ లైట్లు పంపిస్తానని హామి ఇవ్వడం పట్ల గ్రామస్తులు ధన్యవాదాలు చెప్పారు.ఈ కార్యక్రమంలో నర్సంపల్లి మాజీ సర్పంచ్ హనుమాన్ రాథోడ్, రేషన్ డీలర్ చెవ్వ కొండల్ రెడ్డి గ్రామస్తులు చెవ్వ యాది రెడ్డి, కడారి జంగయ్య, కామెళ్ళ కుమారస్వామి, నార్ని రాజేష్ రెడ్డి, కడారి గణేష్, ఎడారి చిన్న జంగయ్య, మాచర్ల సైదులు, పోలే రాంబాబు, ఓనం భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెడుపై మంచికి జయం.. భారతీయ సంస్కృతికి సజీవ ప్రతిబింబం హోలీ

## కేరింతల కేలి... హోలీ సందడి-పాలకీడు మండల కేంద్రంలో ఘనంగా హోలీ సంబరాలు





పాలకీడు, ప్రజాదర్బార్, మార్చ్ :03:పాలకీడు మండల కేంద్రంలో హోలీ పండుగ పర్వదినం సందడి వాతావరణంలో జరిగింది. ముఖ్యంగా చిన్నారులు రంగురంగుల కలర్లు చల్లి కేరింతలు కొడుతూ హోలీ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. కాలనీలు, వీధుల్లో ఉదయం నుంచే పిల్లల అల్లరి సందడి కనిపించింది. ఒకరిపై ఒకరు రంగులు పోసుకుంటూ, నీటి తుపాకులతో ఆడిపాడుతూ పండుగ ఆనం దాన్ని పంచుకున్నారు. తల్లిదండ్రుల సమక్షంలో సురక్షితంగా వేడుకలు నిర్వహించారు.

ఎటువంటి అపశృతి లేకుండా హోలీ పండుగను చిన్నారులు సంతోషంగా జరుపుకోవడం విశేషం.ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ,భారతీయ సంస్కృతిలో పండుగలు కేవలం సంబరాలకు మాత్రమే పరిమితం కావు. అవి మన ఆత్మను, ఆచారాలను, ఆలోచనలను తీర్చిదిద్దే ఆధ్యాత్మిక పాఠాలుగా నిలుస్తాయి,హోలీ అంటే రంగులు. కానీ ఆ రంగుల వెనుక ప్రకృతి సోయగం దాగి ఉంది. పసుపు పూలు, గులాబీలు, చెర్రీ పుష్పాలు, నీలి ఆకాశం ప్రకృతి ఇచ్చిన ఈ వర్ణాలను మనం పరస్పరం పంచుకోవడం అంటే ప్రకృతితో మన అనుబంధాన్ని పునరుద్ఘాటించడం. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ సహజ వనరులతో తయారైన రంగులనే వినియోగించడం పర్యావరణ పరిరక్షణకు, ఆరోగ్య రక్షణకు దోహదం చేస్తోంది,హోలీకి కులం, మతం, ప్రాంతం అనే భేదాలు లేవు. ఉత్తర భారతదేశంలో ఘనంగా జరుపుకునే ఈ పండుగ ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరించింది. ఇది వైవిధ్యంలోని ఏకత్వాన్ని ప్రతిబింబించే పండుగగా నిలుస్తోంది. నేటి కాలంలో సామాజిక మాధ్యమాల కారణంగా విభేదాలు పెరుగుతున్న సందర్భంలో, హోలీ మనకు ఒక గొప్ప పాఠాన్ని నేర్పుతుంది-రంగులు కలిసినప్పుడే అందం పెరుగుతుంది; మనుషులు కలిసినప్పుడే దేశం బలపడుతుంది,

భారతదేశం వైవిధ్యానికి ప్రతీక. భాషలు, సంప్రదాయాలు, వేషాలు భిన్నమైనా మనం ఒకటే అన్న భావనను బలపరిచే పండుగ హోలీ. ఇది కేవలం రంగుల సంబరం కాదు-భక్తి, భ్రాతృత్వం, భవిష్యత్తుపై ఆశ అనే మూడు విలువల సమ్మేళనం,ఈ హోలీ మనకు కేవలం ఆనందాన్నే కాదు, ఆలోచననూ అందించాలి. చెడును దహనం చేసి మంచిని ఆహ్వానిద్దాం. సహజ రంగులతో ప్రకృతిని కాపాడుదాం. విభేదాలను మరిచి హృదయాలను కలుపుదాం. ఎందుకంటే హోలీ అంటే కేవలం రంగుల ఆట కాదు.. మనసుల కలయిక. హోలీ అంటే సంబరం మాత్రమే కాదు-సంస్కృతి సజీవత. రంగుల పండుగ మన దేశానికి రంగుల భవిష్యత్తును అందించాలన్నారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ సుజాత, ఉప సర్పంచ్ లక్ష్మి సత్యం వార్డు మెంబెర్లు జానీ, వెంకటయ్య, శ్రీను యూత్ సభ్యులు, నాగరాజు, సురేష్, నవీన్, చంటి హనుమంత్, రాములు మహేందర్, వెంకన్న, అన్వేష్,సతీష్, ఉత్తమ్, తదితరులు పాలుగోన్నారు

# 30 గ్రామాలకు నిలిచిపోయిన మిషన్ భగీరథ నిటి సరఫరా

**- లోకల్ రాజకీయ నాయకులు అండదండలతో ఇష్టం వచ్చినట్టు రోడ్డు నిర్మాణం- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో బ్రహ్మోత్సవాల్లో చిరు వ్యాపారులు అవస్థలు**




అన్నపురెడ్డిపల్లి, మార్చి 03 (ప్రజాదర్బార్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో వేలాది మంది భక్తులు తరలివచ్చే బ్రహ్మోత్సవాల సమయంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణి మండలంలో రోడ్డు వెడల్పు అభివృద్ధి పనులురోడ్డు కాంట్రాక్టు నిర్లక్ష్యంగా వైఖరితో 30 గ్రామాలకు మిషన్ భగీరథ నీటి సరఫరా కు అంతరాయం, శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో చిరు ఇబ్బందికి గురిచేసిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మిషన్ భగీరథ వాటర్ లీక్ అవ్వడం తో ఆలయ గ్రౌండ్లో చిరు వ్యాపారులు అవస్థలు పడుతున్న నేపథ్యంలో చర్యలు చేపట్టని అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ముందుకు సాగడం లేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్య అన్నపురెడ్డిపల్లి మండలం చంద్రుగొండ మండలం సత్తుపల్లి మండలంలోని కిష్టారం గ్రామానికి నీటి సరఫరా చేసే హెవీ మిషన్ భగీరథ పైప్ లైన్ పైకాంట్రాక్టరు నిర్లక్ష్యం పనిచేసేటప్పుడు పైపులైన్ డ్యామేజ్ కారణంగా నీటి సరఫరాకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు పండుగ పర్వదినాన30 గ్రామాల ప్రజలు ఇబ్బందులు కారణం కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ధోరణి రోడ్డు నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ స్పందించి కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా పాలన - ప్రగతి పాలనపై జిల్లా కలెక్టర్లతో రేవంత్ రెడ్డి సమీక్ష



నిజామాబాద్ మార్చి 03: ప్రజాదర్బార్ ప్రతినిధి: డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. ఈ సమావేశంలో ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు.. 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై, ఇతర పలు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు కీలక సూచనలు చేయడం జరిగింది. నిజమైన అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలి అని,గ్రామ సభల్లో సంక్షేమ పథకాల వారీగా ప్రభుత్వం చేకూరుస్తున్న లబ్ధిని ప్రజలకు వివరించాలి అని, ప్రజా ప్రభుత్వంలో అందిస్తున్న రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లబ్ధి దారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని అన్నారు. అంతే కాకుండావిద్యా వ్యవస్థలో ప్రజా ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి అని ,ప్రభుత్వ ఆసుపత్రులను పటిష్టం చేసేందుకు సమీపంలోని మెడికల్ కాలేజీలకు అనుసంధానం చేయాలి అని, తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందిచేలా చర్యలు తీసుకోవాలి. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతి నెలా బిల్లుల చెల్లింపులు కచ్చితంగా అందేలా చర్యలు చేపట్టాలి 99 డేస్ ప్రోగ్రాం లో గ్రామ స్థాయి నుంచి జిల్లా వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలి తెలపడం జరిగింది.



# జిన్నారంలో ఘనంగా హోలీ సంబరాలు

జిన్నారం, మార్చి 3 (ప్రజాదర్బార్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ కేంద్రంలో మంగళవారం హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. రంగుల పండుగగా పేరుగాంచిన హోలీ సందర్భంగా పట్టణం మొత్తం ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రజలు పరస్పరం రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు. వారు ప్రధాన వీధుల గుండా పర్యటిస్తూ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. యువకులతో కలిసి రంగులు చల్లుకుంటూ పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు. ప్రజాప్రతినిధులు పాల్గొనడంతో గ్రామ ప్రజల్లో మరింత ఆనందం వ్యక్తమైంది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జనార్ధన్ మాట్లాడుతూ పండుగలు సమాజంలో ఐక్యతను పెంపొందించేవని, మన మధ్య ఉన్న భేదాలను తొలగించి స్నేహభావాన్ని బలపరుస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సఖ్యతతో, సౌహార్దంతో పండుగలను జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ హోలీ పండుగ మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ఈ పండుగ ప్రతి ఒక్కరిలో ఆనందాన్ని, ప్రేమను, స్నేహాన్ని పెంచుతుందని అన్నారు. యువత మంచి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు బురెడ్డి స్వప్న రాజేందర్ రెడ్డి, ఎర్రవల్లి దీనా ప్రవీణ్, శిల్పా నాగరాజు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్, రాజిరెడ్డి, బోజిరెడ్డి, గాండ్ల శ్రీనివాస్, వడ్ల ఆనంద్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నేడే హోలీ.... రంగుల కేళి...
# రంగుల ఆట కాదు.. మనసుల కలయిక

**హోలీ అంటే సంబరం మాత్రమే కాదు-సంస్కృతి సజీవత-హోలీ అంటే రంగులే...కానీ ఆ రంగుల వెనుక ప్రకృతి సోయగం-ప్రకృతి ఇచ్చిన ఈ వర్ణాలను మనం పరస్పరం పంచుకోవడము-భారతీయ సంస్కృతికి ప్రతిబింబం హోలీ..!**



కొత్తూరు, మార్చి 03 (ప్రజా దర్బార్): భారతీయ సంస్కృతిలో పండుగలు కేవలం సంబరాలకు మాత్రమే పరిమితం కావు. అవి మన ఆత్మను, ఆచారాలను, ఆలోచనలను తీర్చిదిద్దే ఆధ్యాత్మిక పాఠాలుగా నిలుస్తాయి. అలాంటి మహోన్నత పండుగల్లో 'హోలీ' ఒకటి. శిశిర ఋతువుకు వీడ్కోలు పలుకుతూ వసంతాన్ని ఆహ్వానించే ఈ రంగుల పండుగ, భారతీయ జీవన శైలిలో ఆనందం, ఐక్యత, భక్తి అనే విలువలను సమగ్రంగా ప్రతిబింబిస్తుంది. ఈనెల 3 న సంపూర్ణ చంద్రగ్రహణం వున్న నేపథ్యంలో నేడు హోలీ పండుగను నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు జరుపుకుంటున్నారు. ప్రహ్లాద-హిరణ్యకశిపుడు-హోలిక పురాణ గాథ. అహంకారానికి ప్రతీకగా నిలిచిన హిరణ్యకశిపుడి దురహంకారాన్ని, భక్తి శక్తి ఎలా జయించిందో ఈ కథ తెలియజేస్తుంది. హోలిక దహనం ద్వారా చెడుపై మంచికి జయమనే సందేశం తరతరాలకు అందుతోంది. ఈ గాథ భక్తి పరాక్రమాన్ని మాత్రమే కాకుండా, అధికార దుర్వినియోగం ఎంత శక్తివంతమైనదైనా సత్యం ముందు నిలబడలేదనే నైతిక బోధనను కూడా ఇస్తుంది. హోలీ అంటే రంగులు. కానీ ఆ రంగుల వెనుక ప్రకృతి సోయగం దాగి ఉంది. పసుపు పూలు, గులాబీలు, చెర్రీ పుష్పాలు, నీలి ఆకాశం ప్రకృతి ఇచ్చిన ఈ వర్ణాలను మనం పరస్పరం పంచుకోవడం అంటే ప్రకృతితో మన అనుబంధాన్ని పునరుద్ఘాటించడం. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ సహజ వనరులతో తయారైన రంగులనే వినియోగించడం పర్యావరణ పరిరక్షణకు, ఆరోగ్య రక్షణకు దోహదం చేస్తోంది. హోలీకి కులం, మతం, ప్రాంతం అనే భేదాలు లేవు. ఉత్తర భారతదేశంలో ఘనంగా జరుపుకునే ఈ పండుగ ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరించింది. ఇది వైవిధ్యంలోని ఏకత్వాన్ని ప్రతిబింబించే పండుగగా నిలుస్తోంది. నేటి కాలంలో సామాజిక మాధ్యమాల కారణంగా విభేదాలు పెరుగుతున్న సందర్భంలో, హోలీ మనకు ఒక గొప్ప పాఠాన్ని నేర్పుతుంది-రంగులు కలిసినప్పుడే అందం పెరుగుతుంది; మనుషులు కలిసినప్పుడే దేశం బలపడుతుంది. నగరీకరణ, వేగవంతమైన జీవనశైలి మధ్య మనిషి ఒంటరితనాన్ని అనుభవిస్తున్నాడు. అలాంటి పరిస్థితుల్లో హోలీ ఒక సామాజిక థెరపీలా పనిచేస్తుంది. "హ్యాపీ హోలీ" అంటూ పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకోవడం, చిన్న చిన్న విభేదాలను మరిచి క్షమాపణలు కోరుకోవడం-ఇవన్నీ మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. అయితే రసాయన రంగుల అధిక వినియోగం, నీటి వృథా, అసభ్య ప్రవర్తన వంటి ప్రతికూల అంశాలు హోలీ అసలైన ఆత్మను దెబ్బతీస్తున్నాయి. అందుకే సహజ రంగులతో, సుస్థిర విధానాలతో హోలీని జరుపుకోవడం సమయానుకూలం భాషలు, సంప్రదాయాలు, వేషాలు భిన్నమైనా మనం ఒకటే అన్న భావనను బలపరిచే పండుగ హోలీ. ఇది కేవలం రంగుల



సంబరం కాదు-భక్తి, భ్రాతృత్వం, భవిష్యత్తుపై ఆశ అనే మూడు విలువల సమ్మేళనం. ఈ హోలీ మనకు కేవలం ఆనందాన్నే కాదు, ఆలోచననూ అందించాలి. చెడును దహనం చేసి మంచిని ఆహ్వానిద్దాం. సహజ రంగులతో ప్రకృతిని కాపాడుదాం. విభేదాలను మరిచి హృదయాలను కలుపుదాం. ఎందుకంటే హోలీ అంటే కేవలం రంగుల ఆట కాదు.. మనసుల కలయిక. హోలీ అంటే సంబరం మాత్రమే కాదు-సంస్కృతి సజీవత. రంగుల పండుగ దేశానికి రంగుల భవిష్యత్తును అందించాలి. హోలీ పండుగ పురస్కరించు కొని షాద్ నగర్ నియోజకవర్గం ప్రజలకు మంగళవారం షాద్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఏమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ హోలీ పండుగ వేళ ప్రజలందరు సంతోషంతో, సరదాగా పండుగ జరుపుకోవాలని ఆయన అన్నారు..

# నాగారం మండలంలో ఘనంగా హోలీ పండుగ సంబరాలు

నాగారం ప్రజాదర్బార్: (మార్చి 03 )నాగారం మండల ప్రజలు మంగళవారం హోలీ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే తమ తమ ప్రాంతాలలో చిన్న పెద్ద తేడా లేకుండా చిన్న పిల్లలు యువతీ యువకులు మహిళలు పెద్దలు ఒకరిపై ఒకరు రంగులను చల్లుకొని హోలీ పండుగను జరుపుకున్నారు. చిన్నారులు ఉదయం నుండే చిన్న చిన్న కర్రలతో జాజిరి పాటలు పాడుతూ జాజిరి ఆటలు ఆడారు. హోలీ పర్వదినంతో గ్రామాలు కాలనీలన్నీ రంగుల మయంగా మారి సందడి వాతావరణం నెలకొంది. నాయకులు ఒకరికొకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. మండల పరిధిలోని ప్రస్తాల గ్రామంలో చిన్నారులు వీరన్న బల్లికోడే వీర గంధం పూసుకుని..., కామా కామయ్య వలలో కామా గోళీలు వలలో ... అంటూ పాటలు పాడుతూ కోలలతో ఆటలాడుతూ జరుపుకున్న హోలీ పండుగ తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశవ్యాప్తంగా హిందువులు జరుపుకునే పండుగల్లో హోలీ పండుగ కూడా ఒకటి. ప్రతియేటా ఫాల్గుణ మాసంలోని శుక్ల పక్షం పౌర్ణమి తిథి రోజు ఈ హోలీ పండుగను జరుపుకుంటారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా హోలీ వేడుకలను నిర్వహిస్తారు. వసంత కాలంలో వాతావరణములో మార్పులు జరగటం వల్ల వైరల్ జ్వరం, జలుబు వస్తాయని,అందుకు సహజమైన రంగు పొడులను



చల్లుకోవడం వల్ల ఔషధముగా పనిచేస్తుందని ప్రజలు విశ్వసిస్తారు. సంప్రదాయంగా రంగులను నిమ్మ కుంకుమ పసుపు బిల్వ మోదుగు పూలతో తయారుచేసి ఒకరిపై ఒకరు చల్లుకుంటూ హోలీ సంబరాలు జరుపుకుంటారు. కులమత బేధాలు లేకుండా జరుపుకునే ఈ హోలీ పండుగ వసంతకాలపు రాకను, ప్రేమ, ఐక్యత, సంతోషం, పాత గొడవలను మరచి కొత్త బంధాలను ఏర్పరచుకోవడాన్ని సూచిస్తుంది. హోలీ పండుగ సంబరాలలో ఆయా గ్రామాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక భరోసా కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ :తుమ్మలపల్లి

నాగార్జునసాగర్ (ప్రతినిధి) మార్చి 02(ప్రజాదర్బార్):–పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక భరోసాగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు అని తుమ్మలపల్లి అన్నారు. పెద్దవూర మండలంలోని మల్లికార్జున ఫంక్షన్ లో సోమవారం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణి చేయడం జరిగింది. పెద్దవూర మండలం పరిధిలో65 మందికి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అర్హులైన వారు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాదగిరి గౌడ్, నాగార్జునసాగర్11. వార్డు కౌన్సిలర్ పగడాల నాగరాజు యాదవ్,



పెద్దవూర సర్పంచ్ వెంకటయ్య గౌడ్, తుంగతుర్తి సర్పంచ్ మెండే ముత్యాలుయాదవ్, వెల్మగూడెం సర్పంచ్ కొమ్మగోని స్వాతి నాగరాజ్ గౌడ్, సంగారం సర్పంచ్ ఈసం రమేష్, ఉంగరాల శీను,తుమ్మలపల్లి రంగారెడ్డి,మండల యాత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేపాకుల సాయి కుమార్ యాదవ్,మాజీ యూత్ అధ్యక్షుడు కిలారి మురళి యాదవ్, పాల్గొన్నారు.

# నేరేడుచర్ల వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో హోలీ వేడుకలు

ప్రజా దర్బార్ నేరేడుచర్ల : నేరేడుచర్ల వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో టౌన్ హాల్ ఉదయం నుండి అంగరంగ వైభవంగా హోలీ వేడుకలు జరిగాయి ఆటపాటలతో జరిగాయి ఇట్టి కార్యక్రమానికి పాల్గొన్నవారు వాసవి క్లబ్ ప్రెసిడెంట్ నీల రామ్మూర్తి. వనితా క్లబ్ ప్రెసిడెంట్ చారగుండ్ల మల్లిక. మరియు వాసవిజిల్లా మాజి అధికారులు రాచకొండ శ్రీనివాసరావు ,కందిబండ శ్రీనివాసరావు .,కందిబండ వాసంతి, కొత్త లక్ష్మణ్, వీరవిల్లి శ్రీలత., మరియు మాజీ అధ్యక్షులు గోళ్ళ సుధాకర్, .ఊటుకూరి నటరాజు ,.మురారిశెట్టి రమేష్ .,గజవెల్లి సుజన్., గరిణె జ్యోతి, మరియు వాసవి క్లబ్ సెక్రటరీ చెరుకు రాము,. ట్రెజరర్ చారగుండ్ల వెంకటేశ్వర్లు. ,వనిత క్లబ్ ట్రెజరర్ జగిని శ్రీవాని., క్లబ్ సభ్యులు భోనగిరి అంజయ్య., ఉప్పల పుల్లయ్య,. పోలిశెట్టి వెంకటేశ్వర్లు.,చిత్తనూరి సత్యనారాయణ,. పోలిశెట్టి వినయ్ కుమార్,. నీల శ్రీనివాస్ ,.పోలిశెట్టి అశోక్ .,రాచకొండ శేఖర్., గుండా సత్యనారాయణ., జూలూరుఅశోక్,. తాళ్లూరు శ్రీనివాస్ ,.గజ్జల కోటేశ్వరరావు., వీరవెల్లి కోటేశ్వరరావు., పోలా నరేష్ కుమార్. ,కందిబండ హరిప్రసాద్. ,కందిబండ బ్రహ్మం .,చందా కిషన్., పాల్వాయి గోపాలకృష్ణ., చందా ఆంజనేయులు. వంకాయల శ్రీనివాస్. గుంటూరు శ్రీనివాస్.



అనంతుల సత్యనారాయణ. వీరవెల్లి వెంకటేశ్వర్లు .వీరవెల్లి శ్రీనివాస్ .చెక్క లక్ష్మణ్. కామేశ్వరరావు .గజ్జల లక్ష్మణ్ .నోముల రామారావు .ఈగ శ్రీనివాస్.,జగన్ శ్రీనివాస్., బొడ్డు నాగేశ్వరరావు., మరియు మహిళలు భువనగిరి కళావతి .,నీల కళ్యాణి .,రాచకొండ శోభ,. రాచకొండ సరిత., చందా స్వప్న .,పారేపల్లి నాగమణి ,.జోగిని కుమారి, టీచర్. వంకాయల విజయ ,.చందా మాధవి., నోముల మాధవి., జగని శ్రీలత పాల్గొన్నారు

# గుమ్మడిదలలో రంగుల హోలీ సంబరాలు
## పాల్గొన్న సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల, మార్చి 3(ప్రజాదర్బార్): సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల పట్టణంలో హోలీ పండుగను మంగళవారం ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే యువత రంగులతో సందడి చేస్తూ వీధుల్లో ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకున్నారు. పట్టణంలోని ప్రధాన వీధులు రంగుల కాంతులతో కళకళలాడగా, ఒకరికి ఒకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పాల్గొని యువతతో కలిసి హోలీ సంబరాల్లో భాగమయ్యారు. ప్రజలతో కలిసి రంగులు చల్లుకుంటూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు సమాజంలో ఐక్యతను పెంపొందించే వేదికలని పేర్కొన్నారు. కుల, మత భేదాలు లేకుండా అందరూ స్నేహభావంతో పండుగలను జరుపుకోవాలని సూచించారు. హోలీ పండుగ ప్రతి ఒక్కరిలో ఆనందాన్ని నింపే పండుగగా నిలుస్తుందని, యువత సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలు సురక్షితంగా, పరస్పర గౌరవంతో పండుగను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు అమ్మగారి సదానంద రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, సూర్యనారాయణ, మహిపాల్ రెడ్డి, చంద్రారెడ్డి, రవీందర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కుంటి మల్లేష్, సీజీఆర్ యువసేన సభ్యులు, స్థానిక యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# వార్డ్ నెంబర్ మృతిపట్ల పలువురి పరామర్శ..

మాడ్గుల మార్చి 3 (ప్రజాదర్బార్) మాడుగుల మండలంలోని జైరాంతండా గ్రామపంచాయతీ మూడో వార్డు సభ్యురాలు వడ్త్యావత్ సుగుణ గత నెల 20నాడు హటన్మరణం చాలా బాధాకరమని ఆమె కుటుంబ సభ్యులకు జయరాం తండా సర్పంచ్ బాలు నాయక్ 5,000 రూపాయలు,మరియు ఉపసర్పంచ్ మంగా లాలూ నాయక్ 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా గ్రామ కార్యదర్శి శేఖర్ 2000 రూపాయలు, నాలుగవ వార్డు సభ్యురాలు సుమలత రఘు 2000 రూపాయలు,5వ వార్డు సభ్యురాలు రూప్లి బన్సీలాల్ 2000వేల రూపాయలు, 6వ వార్డు మెంబర్ శ్రీకాంత్ 2000 రూపాయలు, మరియు ఏడవ వార్డు నెంబర్ నిర్మల లక్ష్మణ్, 2000 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



# హోలీ హోలీల రంగ హోలీ చమ్మకేళీల హోలీ

## -వయో భేదం లేకుండా వేడుకల్లో పాల్గొన్న జనం
## -రంగులు చల్లుకుని, ఆడిపాడి సందడి చేసిన చిన్నా,పెద్ద
## -కలర్‌ఫుల్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు -పలుచోట్ల యువత జోష్‌గా డ్యాన్స్‌లు





యాదాద్రి భువనగిరి ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 3:యాదాద్రి భువనగిరి జిల్లాలో హోలీ సంబురాలు అంబరాన్నంటాయి. సోమవారం రాత్రి కామ దహనం కాగా, మంగళవారం తెల్లవారు జామునుంచే రంగుల కేళీ ప్రారంభమైంది.చిన్నా,పెద్ద వయోభేదం లేకుండా కలర్‌ఫుల్ వేడుకల్లో మునిగితేలారు.రంగులన్నీ ఒక్కచోట కుప్పపోశారా..! అన్నట్లుగా చూపరులకు కనువిందు కలిగింది. స్నేహితులు, బంధువులతో కలిసి ఆడిపాడారు.రకరకాల రంగులను కలిపిన నీటిని చల్లుకుని హోలీ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. మహిళలు,ప్రజాప్రతినిధులు వేడుకల్లో పాల్గొని హోలీ ఆడి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.పల్లెల్లో డప్పులతో ర్యాలీగా తిరుగుతూ హోలీ పాటలు పాడుతూ సందడి చేశారు.చిన్నారుల ఆనందానికి అవధుల్లేవు. బకెట్లు,మగ్గులు,సీసాలు, బొమ్మ తుపాకీల్లో రంగునీళ్లు పోసుకొని గుప్పుతూ కేరింతలు కొట్టారు. యువకులు రోడ్ల పైకి వచ్చి కోడిగుడ్లు, టమాటాలతో స్నేహితులకు కొట్టడంతో పాటు రంగులు చల్లుకుంటూ ఎంజాయ్ చేశారు.డీజేలు పెట్టి డ్యాన్స్‌లు చేస్తూ ఆనందంగా గడిపారు.జిల్లా పరిధిలోని ఆయా నియోజకవర్గాల్లోని పట్టణా



లు,గ్రామాల్లో మంగళవారం హోలీ పండుగ సంబురాలు చిన్నా,పెద్ద,తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకున్నారు. అదే విధంగా రంగులు చల్లి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పలుచోట్ల యువకులు డీజే, బ్యాండ్‌లను ఏర్పాటు చేసి డ్యాన్స్‌లు చేశారు.భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ ప్రజాప్రతి నిధులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి రంగులు జల్లుతూ,బ్యాండ్ మేళా మధ్య డాన్సులు చేస్తూ హోలీ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం భువనగిరి పట్టణంలో వాడవాడలా బైక్ పై తిరుగుతూ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.జిల్లాలోని పలు మండల కేంద్రాలలోని వేడుకల్లో ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,స్థానికులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..హిందూ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.హోలీ అన్ని రంగుల సమ్మేళనంతో కూడుకుందని,జీవితాలు కూడా ఆనందమయంగా ఉండాలని ఆకాంక్షించారు.

# అప్పారెడ్డిపల్లి లో ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవం....


## - హో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యేహో



**మాడ్గుల మార్చి 3 (ప్రజాదర్బార్)**హోమాడుగుల మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో గుట్టపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మూడు రోజులపాటు ఘనంగా జరగగా మంగళవారం నాడు స్వామి వారి రథోత్సవం వివిధ గ్రామాల నుంచి పాల్గొన్న భక్తుల నరసింహ స్వామి నామ స్మరణలతో ఘనంగా జరిగింది. సోమవారం నాడు దేవాలయం వద్దహో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఇతర పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయం అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సోమవారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పాల్గొని నరసింహ స్వామిని దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాలలోహో సర్పంచ్ కాస సత్యనారాయణ, ఉప సర్పంచ్ ఉడతల రజిత యాదయ్య గౌడ్, శ్రీ సుదర్శన కృష్ణ ఫౌండేషన్ చైర్మన్ దేవాలయ కమిటీ చైర్మన్ గౌరవరం వెంకటరెడ్డి, తాజా మాజీ జెడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు గౌరవరం విష్ణువర్ధన్ రెడ్డి, పల్లేటి పద్మ యాదయ్య, పల్లేటి జంగమ్మ యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ తోట చంద్రయ్య యాదవ్ తో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చైర్మన్ ఎన్నికపై తుది నిర్ణయం తీసుకునే అధికారం ఎన్నికల రిటర్నింగ్ అధికారిదే

## - చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక 3 వారాల లోపు నిర్వహించాలి అని తేల్చిన హైకోర్టు






**ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, మార్చి 03:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పూర్తి చేయండి అని రాష్ట్ర హైకోర్టు ఆదేశాలను జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ఎన్నికలు జరిగినప్పటి నుండి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన ఆకుల యాదగిరిని కిడ్నాప్ చేశారని వారి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోర్టు మెట్లు ఎక్కింది. అప్పటినుండి ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్న చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికపై తెలంగాణ హైకోర్టు 3 వారాల లోపు ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమీషన్ ను ఆదేశించింది. కౌన్సిలర్లు ఎవరి ఒత్తిడికి లోనవ్వకుండా స్వచ్ఛందంగా తమ మద్దతును తెలుపుకునేలా చర్యలు తీసుకోవాలని కోర్టు స్పష్టం చేసింది. చైర్మన్ ఎన్నికపై తుది నిర్ణయం తీసుకునే అధికారం ఎన్నికల రిటర్నింగ్ అధికారిదేనని కోర్టు తేల్చి చెప్పింది. ప్రస్తుతం ఉన్న సందిగ్ధతను తొలగించి ఎన్నికల ప్రక్రియను మూడు వారాల్లోగా పూర్తి చేసి, నూతన పాలకవర్గాన్ని ప్రకటించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ హైకోర్టు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ పై స్టే ఉత్తర్వులు వచ్చే సమయానికే ఎన్నిక ముగిసిందని, బీఆర్ఎస్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి మెజారిటీ సాధించారని ఆయన తరపున న్యాయవాదులు కోర్టులో వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తుది తీర్పుని మంగళవారం రోజు జారీ చేసింది. ఇప్పుడు అందరి చూపు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వైపే ఉంది. పట్నం మున్సిపాలిటీ చైర్మన్ పీఠం ఎవరికి దక్కుతుందా అని ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉన్నారు.

# జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు

## - బుసిరెడ్డి.శివ ప్రసాద్ రెడ్డి 8వ వార్డు కౌన్సిలర్ పెబ్బేర్



**పెబ్బేర్ మార్చి 03( ప్రజా దర్బార్ )**పెబ్బేరు మున్సిపాలిటీలో, నేడు బుధవారం రాష్ట్ర, జిల్లా ప్రజలకు హోలీ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని పెబ్బేరు మున్సిపాలిటీ 8వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ బుసిరెడ్డి శివప్రసాద్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా బి.శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, హోలీ పండుగ నిజంగా హిందువుల పండుగే అయినప్పటికి పంజాబ్ సిక్కులతో పాటు, ఉత్తరప్రదేశ్ బృందావనం, మధురలో హోలీ పండుగను 16 రోజులపాటు జరుపుకునే ఆచారం కూడా ఉంది. పురాణ గాథల ప్రకారం కృష్ణుడు చిన్నతనంలో యశోదను రాధా అంత తెల్లగా ఉండగా, తాను నల్లగా ఉన్నాడని మారం చేస్తాడు. కృష్ణుని సమాధాన పరచడానికి రాధకు రంగులు పూసి ఆమె తెలుపు కనపడకుండా చేస్తుందని, అందుకే దీన్ని రాధాకృష్ణ ల ప్రేమకు గుర్తుగా కూడా ఆ ప్రాంతంలో జరుపుకుంటారు. హోలీ అనగానే రంగుల మేళవింపు గుర్తుకు వస్తాయి. గతంలో సహజ రంగులతో హోలీ పండుగ జరుపుకునే వారు. వాటి వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదు. ప్రకృతిలో లభించే వెజిటేబుల్స్ ఆకులు, పూలతో తయారుచేసిన రంగులతో చర్మరంగు నిగారించడమే కాకుండా రుతువులు మారడం వల్ల వచ్చే దుష్ప్రభావాన్ని నివారిస్తుంది.

ఎలాంటి ప్రభావం చూపని పువ్వుల సువాసనలు, కూరగాయల తీయదనాన్ని ఆస్వాదిస్తూ హోలీ ని ఆడుకోవడం మంచిది. మారుతున్న కాలంలోకి మార్కెట్లోకి రసాయన రంగులు గులాలు చేరడంతో పలు వ్యాధులకు కూడా గురయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. రంగుల్లో లోహాలు, ఆమ్లాలు, ఆల్కలైట్, గాజుపొడి, నలుపు రంగులో ఆక్సైడ్, ఆకుపచ్చ రంగులో కాపర్ సల్ఫేట్,

ఎరుపు రంగులో మెర్క్యూరీ సల్ఫేట్, వీటితోపాటు చాక్ పౌడర్ సిల్కాన్ వంటివి ఉంటాయి. ఇవి చల్లడం వల్ల చర్మ వ్యాధులు, కన్నుల్లో పడితే కన్నులు ఎర్రబడడం, గర గర మంటలు వస్తాయి. వీటి వల్ల చూపు తగ్గిపోవడం ఉంటుంది. చర్మవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా ఉంటుందని, కావున హోలీ పండుగను ప్రజలందరూ ఆనందంగా సురక్షితంగా జరుపుకోవాలని బుసిరెడ్డి.శివ ప్రసాద్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

## - యం మాధవి రమేష్ మున్సిపల్ చైర్మన్ వనపర్తి

**వనపర్తి మార్చి03 ( ప్రజా దర్బార్ )** వనపర్తి జిల్లా ప్రజలందరూహోలీ పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని వనపర్తి పట్టణ మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి రమేష్ జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.రసాయనిక (కెమికల్) రంగులు వినియోగించకుండా, పూలు ఔషధ మొక్కలు, ప్రకృతి వనరులతో తయారైన సహజ రంగులను మాత్రమే ఉపయోగించాలని సూచించారు.పర్యావరణానికి, మనుషులకు హాని కలిగించే రసాయనిక రంగులను అసలు వాడకూడదని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు మనందరి బాధ్యత అని పండుగను కూడ పర్యావరణహితంగా జరుపుకోవాలని సూచించారు.ముఖ్యంగా పిల్లలు, మహిళలు, వృద్ధుల ఆరోగ్యన్నీ దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు పాటించాలని హోలీ పండుగను ప్రేమ ఐక్యత సౌభ్రాతృత్వానికి ప్రతిగగ




మలుచుకోవాలని, ఈ పండుగ శుభ సందర్భంగా ఈ వసంతం మీ జీవితంలో సుఖసంతోషాలను నింపాలని కోరుకుంటూ సిరిసంపదలను మీ మనసులో ప్రశాంతత్వం నిల్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ప్రత్యేకంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు,మున్సిపల్ సిబ్బందికి, 33వ వార్డు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# యాదాద్రి జిల్లాలో తీవ్ర విషాదం

## - ఇద్దరు చిన్నారులను చంపి తల్లి ఆత్మహత్య
## - కుటుంబ కలహాలే కారణం...?





**యాదాద్రి భువనగిరి ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 3** :కుటుంబ కలహాలతో ఇద్దరు చిన్నారులను చంపి తల్లి ఆత్మహత్య చేసుకున్న ఘోర విషాద ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని గొల్లగూడెంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మేకల మహేష్ యాదవ్ రైల్వే శాఖలో ఉద్యోగిగా పని చేస్తున్నాడు.ఇతనికి ఐశ్వర్య అనే యువతితో కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది.ఈ దంపతులకు ప్రస్తుతం రెండేళ్ల పాప,10 నెలల బాబు ఉన్నారు.అయితే వీరి మధ్య కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి.దీంతో వీరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి.ఈ క్రమంలోనే ఐశ్వర్య తన ఇద్దరు పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్లింది.కుటుంబ సభ్యులు,పెద్దమనుషులు సర్ది చెప్పి సోమవారం రోజు ఆమెను తీసుకొచ్చి అత్తారింట్లో వదిలేసి వెళ్లారు.కాగా అదేరోజు రాత్రి ఐశ్వర్య తీవ్ర మనస్థాపంతో తన ఇద్దరు చిన్నారులను మెత్తతో ఊపిరాడకుండా చేసి వారిని హతమార్చి అనంతరం తాను ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటనతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి.

# దత్తాత్రేయ స్వామి దర్శనంతో సర్వం సుభిక్షం...
# మాజీ ఏఎంసీ చైర్మన్ విట్టల్ నాయక్



తాండూర్ మార్చి3( ప్రజా దర్బార్) శ్రీ దత్తాత్రేయ స్వామి దర్శనంతో సర్వం సుభిక్షంగా జరుగుతుందని మాజీ ఏఎంసీ చైర్మన్ విట్టల్ నాయక్ అన్నారు.మంగళవారం హోలీ పౌర్ణమి సందర్భంగా ఘాన్గాపూర్ లోని త్రివేణి సంగమంలో నాయక్ దంపతులు నది స్నానం ఆచరించి శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు వేదమంత్రోచ్ఛారణల తో ఆశీర్వదిం ఘనంగా సన్మానించారు. హోలీ పౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు వర్త్య విఠల్ నాయక్ కిష్టమ్మ దంపతులు కలిసి అన్నదాన ప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్ మాట్లాడుతూ పౌర్ణమిరోజు చేసిన పూజలు, దానధర్మాలు, జన్మజన్మల పాపాలు తొలగిపోతా యన్నారు. అన్ని దానాలకన్నా అన్నసమర్పణ గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చు కోవాలని సూచించారు.సహజ రంగులతో హోలీ పండుగ జరుపుకోవాలని కోరారు. నియోజకవర్గ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# బ్రెయిన్ స్ట్రోక్ కు గురైన అమ్మపల్లి విట్టా శ్రీనివాస్ రెడ్డి

## - కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం నింపినమాజీ మంత్రి నిరంజన్ రెడ్డి




**పెద్దమందడి మార్చి03 ( ప్రజా దర్బార్ )** పెద్దమందడి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు అమ్మపల్లి. విట్ట శ్రీనివాస్ రెడ్డి సోమవారం బ్రెయిన్ స్ట్రోక్ కు గురై హైదరాబాద్ లోని సిటీ న్యూరో సెంటర్ హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.వైద్యులను శ్రీనివాస్ రెడ్డి ఆరోగ్యం గురించి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెంట మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జిల్లా రైతు సమితి అధ్యక్షుడు ఎం.జగదీశ్వర్ రెడ్డి, బి.ఆర్.ఎస్ నాయకులు ఉన్నారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నం హోలీ... బుయ్యని శ్రీనివాసరెడ్డి

**తాండూర్ మార్చ్ 3( ప్రజా దర్బార్)** చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నమే హోలీ పండుగని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాసరెడ్డి అన్నారు.అందరి జీవితాల్లో హోలీ పండుగ ఆనందం నింపాలని ఆకాంక్షిస్తూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు.హిందూ సంప్రదాయంలో ప్రతి పండుగ వెనుక ఒక విశిష్టత దాగి ఉంటుంది. దేశవ్యాప్తంగా హిందువులు జరుపుకునే పండుగల్లో హోలీ పండుగ ఒకటని హోలీ పండుగ తెలంగాణ సంస్కృతిలో భాగమై ప్రజలలో ఆనందాన్ని సమైక్యతను నింపుతుందని అన్నారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హోలీ వేడుక అందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.నియోజకవర్గ ప్రజలు ఆనందోత్సాహాలతో వేడుక జరుపుకోవాలని అభిలాషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకోవాలని కోరారు.



Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com